# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 27 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 330/ పేజీలు : 8 / వెల : రూ.5/-




లాభాల్లో ప్రారంభమై.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



## జనవరి 10, 11, 12 తేదీలకు..
# 1.20 లక్షల సర్వదర్శనం టోకెన్లు

- శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం
- మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటుచేసి సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తాం
- భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలి
- టోకెన్లు లేని భక్తులకు ఈ పది రోజుల్లో శ్రీవారి దర్శనం ఉండదు
- తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి

శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి బుధవారం తెలిపారు.

**తిరుపతి :** శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి బుధవారం తెలిపారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాల్లో 87 కౌంటర్లు, తిరుమలలో ఒక కేంద్రంలో నాలుగు కలిపి మొత్తం 91 కౌంటర్లు ఏర్పాటుచేసి సర్వదర్శనం టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని వెల్లడించారు. జనవరి 10, 11, 12వ తేదీలకుగాను 9వ తేదీన ఉదయం 5 గంటల నుంచి 1.20 లక్షల టోకెన్లు విడుదల చేస్తామని, మిగిలిన తేదీలకు ఒకరోజు ముందుగా జారీ చేస్తామని తెలిపారు. భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాలని.. టోకెన్లు లేని భక్తులకు ఈ పది రోజుల్లో శ్రీవారి దర్శనం ఉండదని స్పష్టం చేశారు.

## ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి...
# సహకరిస్తాం..!!



### సినీ పెద్దలకు సీఎం రేవంత్ భరోసా

- సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశం
- తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలి
- పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు
- బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటాం.. 'పుష్ప'కు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం..
- శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు
- అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే..
- తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి
- ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి
- ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి
- 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది
- తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం
- ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా

2లో



**హైదరాబాద్:** సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్

## విద్యుత్ భారం మోపాలని ఈఆర్సీకి...
# సిఫార్సు చేసింది జగన్ కాదా?

### వైకాపా పెంచిన విద్యుత్ ఛార్జీలకు వాళ్లే ధర్నాకు పిలుపునివ్వడం హాస్యాస్పదం

- ప్రపంచంలో ఈతరహా వింత పోకడ ఎక్కడా చూసి ఉండమని ఎద్దేవా..
- జగన్ ఇంటి ముందు ధర్నా చేయాలి... కలెక్టరేట్లలో కాదు..
- గతంలో తెదేపా ప్రభుత్వం రాష్ట్రానికి మిగులు విద్యుత్ ఇచ్చింది
- విద్యుత్ రంగ వ్యవస్థలను జగన్ ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసు
- అనుయాయులకు దోచిపెట్టేందుకు అధిక ధరలతో కొనుగోళ్లు చేశారు
- రాష్ట్రాన్ని రివర్స్ పాలనతో అట్టడుగు స్థాయికి తీసుకెళ్లారు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి:** వైకాపా పెంచిన విద్యుత్ ఛార్జీలకు వాళ్లే ధర్నాకు పిలుపునివ్వడం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రపంచంలో ఈ తరహా వింత పోకడ ఎక్కడా చూసి ఉండమని ఎద్దేవా చేశారు. జగన్ ఇంటి ముందు ధర్నా చేయాలని.. కలెక్టరేట్లలో కాదని చెప్పారు. "ప్రజలపై విద్యుత్ భారం మోపాలని ఈఆర్సీకి సిఫార్సు చేసింది జగన్ కాదా? గతంలో తెదేపా ప్రభుత్వం రాష్ట్రానికి మిగులు విద్యుత్ ఇచ్చింది. విద్యుత్ రంగ వ్యవస్థలను జగన్ ఎలా నాశనం చేశారో అందరికీ తెలుసు. అనుయాయులకు దోచిపెట్టేందుకు అధిక ధరలతో కొనుగోళ్లు చేశారు. రాష్ట్రాన్ని రివర్స్ పాలనతో అట్టడుగు స్థాయికి తీసుకెళ్లారు" అని గొట్టిపాటి రవికుమార్ చెప్పారు



## బంగాళాఖాతంలో ఏర్పడిన
# తీవ్ర అల్పపీడనం..!!

### అల్పపీడనం ప్రభావం..
### గంటకు 65 కి.మీ. వేగంతో గాలులు

- రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు
- రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలి
- విశాఖ వాతావరణ కేంద్రం

**విశాఖ:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం.. బలహీనపడి అల్పపీడనంగా మారిందని విశాఖ వాతావరణ శాఖ అధికారి సుధావల్లి తెలిపారు. దీని ప్రభావంతో 1.5 కి.మీ. మేర ఉపరితల ఆవర్తనం ఏర్పడినట్లు పేర్కొన్నారు. అల్పపీడన ప్రభావంతో తీరం వెంబడి గంటకు 65 కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని పోర్టుల వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు చెప్పారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. వచ్చే 24 గంటలు నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొన్నారు. రానున్న రెండ్రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను 2024..
# మలుపు తిప్పింది..!!

### ఏపీ రాజకీయాలను అనూహ్యంగా మలుపు తిప్పిన సంవత్సరం

- 2019లో 151 సీట్లు దక్కించుకున్న ఫ్యాన్ పార్టీ 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం
- గత ఎన్నికల్లో 23 స్థానాలకే పరిమితమైన తెలుగుదేశం పార్టీ...
- ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో 144 స్థానాల్లో గెలిచింది...
- బీజేపీ, జనసేనలతో కలిసి టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది
- కేంద్రంలో,రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వాలే ఉండడంతో అమరావతి పనుల్లో పెరిగిన వేగం
- 2024 మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ పరాజయం పాలైంది
- టీడీపీకి 45.60 శాతం ఓట్లు వచ్చాయి..వైఎస్ఆర్ సీపీకి39.37 శాతం ఓట్లు దక్కాయి
- జగన్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఎంత ఉందో ఫలితాలే నిదర్శనం
- చంద్రబాబు కేబినెట్ లో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు.
- జనసేన నుంచి కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ కు చోటు దక్కింది
- త్వరలోనే నాగబాబు కూడా చంద్రబాబు కేబినెట్ లో చేరనున్నారు
- అధికారానికి దూరం కావడంతో వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు
- పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు ఆ పార్టీ చీఫ్ జగన్ ప్రయత్నాలు

2లో



ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను 2024 మలుపు తిప్పింది. ఐదేళ్లు అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ అధికారాన్ని కోల్పోయింది. 2019లో 151 సీట్లు దక్కించుకున్న ఫ్యాన్ పార్టీ 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది.



ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను 2024 మలుపు తిప్పింది. ఐదేళ్లు అధికారంలో ఉన్న వైఎస్ఆర్‌సీపీ అధికారాన్ని కోల్పోయింది. 2019లో 151 సీట్లు దక్కించుకున్న ఫ్యాన్ పార్టీ 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. గత ఎన్నికల్లో 23 స్థానాలకే పరిమితమైన తెలుగుదేశం పార్టీ ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో 144 స్థానాల్లో గెలిచింది. బీజేపీ,

# ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి సహకరిస్తాం..!!

**(మొదటిపేజి తరువాయి)** అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు.

**బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటాం: సీఎం**

"ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం" అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు.

**'పుష్ప'కు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం..** "సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం" అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.





**ప్రభుత్వం సహకరిస్తేనే..: నాగార్జున**

ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. "ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి" అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు.

**సీఎంతో సమావేశంలో పలువురు ప్రముఖులు తెలిపిన అభిప్రాయాలు ఇలా..**

"తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం" – దర్శకుడు రాఘవేంద్రరావు

"నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దు" – నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి

"సంధ్య థియేటర్ ఘటన మమల్ని ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం" – మురళీ మోహన్

"ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల" – నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు

### జగన్ ప్రజాదర్బార్ నిర్వహించడం

## హాస్యాస్పదం: ఎమ్మెల్యే యార్లగడ్డ

**విజయవాడ:** ముఖ్యమంత్రి చంద్రబాబును ఎదుర్కొనే ధైర్యం లేకనే జగన్ అసెంబ్లీకి రావడం లేదని గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. విజయవాడ రామవరప్పాడులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న యార్లగడ్డ.. జగన్‌పై విమర్శలు గుప్పించారు. పులివెందుల పర్యటనలో భాగంగా జగన్ ప్రజాదర్బార్ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను జగన్ సొంత నిధులతో పరిష్కరిస్తారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలకు రాకుండానే మైక్ ఇవ్వడం లేదంటూ అసత్యాలు చెబుతున్నారన్నారు. జగన్‌కు మైక్ ఇవ్వరేమోనన్న ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. శాసనసభకు రాకపోవడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అవుతుందన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారన్నారని, 11 మంది శాసనసభ్యులు ఉంటే ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వైకాపాకు ప్రతిపక్ష హోదా ప్రజలే ఇవ్వలేదని యార్లగడ్డ వ్యాఖ్యానించారు.

## రాజధానిలో ఆసక్తికర ఫ్లెక్సీలు..

సోషల్ మీడియా పోస్టింగ్స్‌పై రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీల మధ్య చాలా పెద్ద ఎత్తున వివాదం నడుస్తోంది. సోషల్ మీడియాను వ్యక్తిగత దూషణలకు, దుష్ప్రచారాలకు,




మహిళలను అవమానించడానికి ఉపయోగిస్తున్నారని అధికార ఎన్డీఏ కూటమి తీవ్ర చర్యలకు దిగింది. ప్రభుత్వాలను అస్థిర పరిచే కుట్రలకు కూడా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియా పోస్టింగ్స్ విషయంలో కఠిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్న వాదన తెరపైకి వచ్చింది. దీనికి కేంద్ర మంత్రుల నుంచి కూడా మద్దతు లభిస్తుంది.. మరోవైపు ఏపిలో టిడిపి, వైసిపి మధ్య సోషల్ మీడియా పోస్టింగ్స్ విషయంలో మాటల యుద్ధం జరుగుతోంది. సోషల్ మీడియాలో పోస్టింగ్స్ పెట్టినందుకే తమ పార్టీ కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారంటూ వైసిపి నేతలు గగ్గోలు పెడుతున్నారు. అటు అధికార కూటమీ మాత్రం వ్యక్తిగత దూషణలు, విఐపి కుటుంబ సభ్యులను కించపరచడం, ప్రభుత్వంపై , దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదంటుంది. ఈ క్రమంలోనే రాజధానిలో వెలసిన పెద్ద పెద్ద బ్యానర్లు, ఫ్లెక్స్‌లపై ఆసక్తి కర చర్చ నడుస్తోంది. చెడు వినవద్దు, చెడు చూడవద్దు, చెడు కనవద్దు అన్న మూడు కోతుల బొమ్మల గురించి అందరికి తెలిసింది. ఈ మూడు కోతుల బొమ్మను అనేక చోట్ల ఏర్పాటు చేస్తుంటారు. ఇప్పుడే అదే బొమ్మను ఉపయోగించి సోషల్ మీడియాలో చెడు ప్రచారం వద్దంటూ ఈ ఫ్లెక్స్‌లను ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాను మన మంచి కోసం వాడుదాం అంటూ వెలసిన ఫ్లెక్స్‌లు అందరిని ఆలోచింప చేస్తున్నాయి. అసత్య ప్రచారాలకు దూషణలకు స్వస్తి పలుకుదాం అంటూ కూడా ఈ ఫ్లెక్సీల్లో పెట్టారు. అయితే వీటిని ఎవరూ ఏర్పాటు చేశారన్నఅన్న అంశంపై స్పష్టత లేదు. అమరావతి రాజధానిలో పాటు విజయవాడ నగరంలో ఈ ఫ్లెక్సీలు వెలిశాయి. అయితే ప్రభుత్వం చట్టం తీసుకురావడానికి ముందే ప్రజల్లో అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు స్థానికులు ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఫ్లెక్స్‌లు పెట్టి ఉంటాయర్న భావన వ్యక్తం అవుతోంది. ఏది ఏమైనా మూడు కోతుల బొమ్మలతో సోషల్ మీడియాలో చెడు ప్రచారం వద్దన్న ఫ్లెక్స్‌లు మాత్రం టాక్ ఆఫ్ ధి టౌన్‌గా మారాయి.

### సంక్రాంతికి గుంతల్లేని రోడ్లు...

## సాధ్యమయ్యేనా?

**19,911 కి.మీ.మేర గుంతలు పూడ్చాలని లక్ష్యం**

**ఇప్పటికి 5 వేల కి.మీ.లోనే పూర్తయిన పనులు**

**వైకాపా ప్రభుత్వంలో రూ.200 కోట్ల బకాయిలు**

**వాటిని చెల్లిస్తేనే పనులు వేగంగా చేస్తామంటున్న గుత్తేదారులు**

**రాష్ట్రంలో రహదారులను సంక్రాంతి నాటికి గుంతల రహితంగా మారుస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుంటే.. అది సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడంలేదు.**

**అమరావతి:** రాష్ట్రంలో రహదారులను సంక్రాంతి నాటికి గుంతల రహితంగా మారుస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుంటే.. అది సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడంలేదు. గత వైకాపా ప్రభుత్వం నిరుడు గుంతలు పూడ్చిన గుత్తేదారులకు బిల్లులు చెల్లించకుండా చేతులెత్తేసింది. ఇప్పుడా బకాయిలు ఇస్తే, పనులు వేగంగా చేస్తామని గుత్తేదారులు చెబుతున్నారు. దీంతో సంక్రాంతి నాటికి గుంతల రహిత రోడ్ల లక్ష్యం నెరవేరడం కష్టమేనని తెలుస్తోంది.


**లక్ష్యాన్ని నిర్దేశించినా..** జగన్ ప్రభుత్వ హయాంలో అడుగుకో గుంతతో రోడ్లు అధ్వానంగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక నవంబరు 2న 'గుంతల రహిత రహదారులు' కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. రూ.860.81 కోట్లతో 19,911 కి.మీ.లలో గుంతలు పూడ్చే పనులు చేపట్టారు. 4,210 పనులకు టెండర్లు పిలిచి గుత్తేదారులకు పనులు అప్పగించారు. డిసెంబరు మొదటి వారానికి 2,511 కి.మీ., రెండో వారానికి 3 వేల కి.మీ., మూడో వారానికి 3,500 కి.మీ., నాలుగో వారానికి 3,400 కి.మీ., జనవరి మొదటి వారానికి 3,500 కి.మీ., సంక్రాంతి నాటికి మిగిలిన 4 వేల కి.మీ.లలో గుంతలు పూడ్చాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ లెక్కన డిసెంబరు నాలుగో వారం ముగిసేనాటికి 12,411 కి.మీ.లలో పనులు పూర్తికావాలి. కానీ ఇప్పటికి 5 వేల కి.మీ.లలో మాత్రమే గుంతలు పూడ్చారు. వీటిలో కూడా ఎమ్మెల్యేలు చొరవ తీసుకున్నచోట్ల పనులు చేశారు. అరకిలోమీటరు.. అంతకంటే ఎక్కువ స్ట్రెచ్ పూర్తిగా వేయాల్సిన చోట్ల పనులు చేయడంలేదు.

**బకాయిలు ఇస్తే...** ఇప్పటి వరకు గుత్తేదారులు చేసిన పనులకు దాదాపు రూ.100 కోట్లు చెల్లించాల్సి ఉంది. అలాగే గత ఏడాది జిల్లా, రాష్ట్ర రహదారుల్లో గుంతలు పూడ్చే నిర్వహణ పనులు చేసిన చిన్న గుత్తేదారులకు రూ.200 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. వీటిని చెల్లిస్తే..పనులు వేగంగా చేస్తామని గుత్తేదారులు చెబుతున్నారు. కొద్దిరోజుల కిందట కూటమి ప్రభుత్వం..ఆర్అండ్‌బీ గుత్తేదారులకు రూ.620 కోట్లు చెల్లించింది. ఇవన్నీ ఎన్‌డీబీ, సీఆర్ఎఫ్, ప్రణాళిక పనులకింద రోడ్ల విస్తరణ పనులు చేసిన పెద్ద గుత్తేదారులకు చేరాయి. అయితే రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉండే మరమ్మతులు చేసిన గుత్తేదారులకు చెల్లింపులేవీ జరగలేదు. వీరంతా బకాయిల కోసం ఒత్తిళ్లు తీసుకొస్తున్నారు. ఆర్అండ్‌బీ ఇంజినీర్లు మాత్రం వర్షాల కారణంగా గుంతలు పూడ్చే పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, సంక్రాంతి నాటికి కాకపోయినా.. జనవరి ఆఖరుకు గుంతల రహిత రోడ్ల కార్యక్రమాన్ని పూర్తిచేస్తామని చెబుతున్నారు.

# లాభాల్లో ప్రారంభమై.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

**స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ 0.39 పాయింట్ల నష్టంతో, నిఫ్టీ 22 పాయింట్ల లాభంతో ముగిశాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఆటో, ఫైనాన్స్ రంగ షేర్ల కొనుగోళ్ల మద్దతుతో కాసేపు రాణించాయి. తర్వాత ప్రధాన షేరల్లో మదుపర్లు విక్రయాలకు దిగగా నష్టాల్లోకి జారుకున్నాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకుల్లో కదలాడిన సూచీలు చివరకు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 78,557.28 పాయింట్ల (క్రితం ముగింపు 78,472.87) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,173.38 - 78,898.37 మధ్య




కదలాడింది. చివరకు 0.39 పాయింట్ల నష్టంతో 78,472.48 వద్ద స్థిరపడింది. ఇక ఇంట్రాడేలో 23,854.50 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 22 పాయింట్ల లాభంతో 23,750 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 (SENSEX- 30) సూచీలో అదానీ పోర్ట్స్, ఎంఅండ్ఎం, మారుతీ సుజుకీ, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. టైటాన్, ఏషియన్ పెయింట్స్, జొమాటో, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, రిలయన్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2,642 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ 12 పైసలు క్షీణించి 85.27 వద్ద ముగిసింది.

### ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను

## 2024 మలుపు తిప్పింది..!!

**(మొదటిపేజి తరువాయి)** జనసేనలతో కలిసి టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వాలే అధికారంలో ఉండడంతో అమరావతి పనుల్లో వేగం పెరిగింది.

జగన్‌కు కోలుకోలేని దెబ్బ... ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి 2024 మేలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ పరాజయం పాలైంది. ఆ పార్టీ కేవలం 11 అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే గెలిచింది. 2019లో ఆ పార్టీ 151 సీట్లతో అధికారాన్ని దక్కించుకొంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా పోటీ చేసి 164 స్థానాలను దక్కించుకున్నాయి. టీడీపీకి 45.60 శాతం ఓట్లు వచ్చాయి. వైఎస్ఆర్ సీపీకి39.37 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. కూటమి ఇచ్చిన ఎన్నికల హామీలతో పాటు జగన్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఎంత ఉందో ఫలితాలే నిదర్శనమని అప్పట్లో టీడీపీ నాయకులు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఈవీఎంలపై వైఎస్ఆర్ సీపీ నాయకులు అనుమానం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఈ ఏడాది జూన్ 6న ప్రమాణం చేశారు. చంద్రబాబు కేబినెట్ లో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. జనసేన నుంచి కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్ కు చోటు దక్కింది. త్వరలోనే నాగబాబు కూడా చంద్రబాబు కేబినెట్ లో చేరనున్నారు. అధికారానికి దూరం కావడంతో వైసీపీ నాయకులు ఆ పార్టీని వీడుతున్నారు. మాజీ డిప్యూటీ సీఎం ఆళ్లనాని, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, మాజీ ఎంపీ బీద మస్తాన్ రావు వైఎస్ఆర్ సీపీని వీడి టీడీపీలో చేరారు. మరో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ కూడా ఆ పార్టీని వీడారు. మరికొందరు నాయకులు కూడా ఆ పార్టీని వీడుతారని ప్రచారం సాగుతోంది. పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు ఆ పార్టీ చీఫ్ జగన్ ప్రయత్నాలు ప్రారంభించారు. 2025 సంక్రాంతి నుంచి జిల్లాల వారీగా పర్యటించనున్నారు.

100 % పొలిటీషియన్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఏర్పడిన పదేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. 2024 ఎన్నికల్లో పోటీ చేసిన 21 అసెంబ్లీ, 2 ఎంపీ స్థానాల్లో ఆ పార్టీ గెలిచి వంద శాతం ఫలితాలను సాధించి రికార్డు క్రియేట్ చేసింది. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారి పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. టీడీపీ, బీజేపీ తో కలిసి కూటమి ఏర్పాటు చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఎన్ డీ ఏ సమావేశంలో పవన్ కళ్యాణ్ ను మోదీ తుఫాన్ తో పోల్చారు. మహారాష్ట్ర ఎన్నికల సమయంలో పవన్ కళ్యాణ్ ను ప్రచారం చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కోరారు. ఆయన ఆహ్వానం మేరకు మహారాష్ట్రలో తెలుగు ఓటర్లు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో పవన్ ప్రచారం చేశారు.

ఏపీ ఫైబర్ నెట్ నుంచి 410 మంది తొలగింపు.. ఛైర్మన్ జీవీ రెడ్డి సంచలన నిర్ణయం.. ఇది ఎన్ డీ ఏ కూటమికి కలిసి వచ్చింది. పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో ఎన్ డీ ఏ కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఇది జాతీయ స్థాయిలో ఆ పార్టీకి గుర్తింపు తెచ్చింది. 2024 గూగుల్ లో ఎక్కువగా సెర్చ్ చేసిన వ్యక్తుల జాబితాలో పవన్ కళ్యాణ్ టాప్ 5 జాబితాలో నిలిచారు. డిప్యూటీ సీఎంగా దూకుడుగా ముందుకు వెళ్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రయత్నిస్తున్నారు. అమరావతి ఊపిరి పీల్చుకో ఎన్ డీ ఏ కూటమిలో టీడీపీ కీలక భాగస్వామిగా మారింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల రుణం అందిస్తామని 2024-25 బడ్జెట్ లో కేంద్రం హామీ ఇచ్చింది. ఇందులో 90 శాతం కేంద్రం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. ఈ రుణంపై 15 ఏళ్లు మారటోరియం ఉంటుంది. దీనికి 4 శాతం వడ్డీ . రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 10 శాతం నిధులను కూడా కేంద్రమే సర్దుబాటు చేస్తుంది. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధుల్లో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఈ రుణాన్ని అందించేందుకు సుముఖతను తెలిపాయి. ఈ మేరకు కేంద్రానికి 2024 అక్టోబర్ లో లేఖ అందింది. ఇందులో భాగంగానే ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు అమరావతిలో పర్యటించారు. మరో వైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది అక్టోబర్ లో రూ. 2,348 కోట్లను విడుదల చేసింది. 75 శాతం నిధులను ఖర్చు చేస్తే మిగిలిన నిధులను విడుదల చేస్తామని కేంద్రం షరతు విధించింది. డిసెంబర్17న పోలవరం ప్రాజెక్టును ఏపీ సీఎం చంద్రబాబు పరిశీలించారు. ప్రాజెక్టు పనులపై ఆయన అధికారులతో సమీక్షించారు. 2026 అక్టోబర్ నాటికి నీటిని నిల్వ చేసేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. తిరుపతి లడ్డూ వివాదం తిరుపతి లడ్డూకు ఉపయోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఈ ఏడాది సెప్టెంబర్ 18న చంద్రబాబు చేసిన ప్రకటన కలకలం రేపింది. ఇందుకు సంబంధించి ఈ ఏడాది జులై 9,సెప్టెంబర్ 16న ఎన్ డీ డీ బీ రిపోర్టును టీడీపీ బయటపెట్టింది. టీటీడీ రిపోర్టును టీడీపీ కార్యాలయం నుంచి ఎలా విడుదల చేస్తారని వైఎస్ఆర్ సీపీ ప్రశ్నించింది. కల్తీ నెయ్యిపై విచారణ జరిపేందుకు సెప్టెంబర్ 24న గుంటూరు రేంజ్ ఐటీ సర్వశ్రేష్టత్రిపాఠి చీఫ్‌గా సిట్ ఏర్పాటైంది. కల్తీ వ్యవహారంపై సీబీఐ విచారణ కోరుతూ అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేసిన సుప్రీం కోర్టు సీబీఐ పర్యవేక్షణలో సిట్ ఏర్పాటు చేస్తూ అక్టోబర్ 4న తీర్పును వెల్లడించింది. ఇందులో ఏపీకి చెందిన ఇద్దరు పోలీస్ అధికారులు, FSSAI అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సభ్యులుగా ఉన్నారు. తిరుపతి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడినందుకు పవన్ కళ్యాణ్ 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. గుంటూరు జిల్లా నంబూరు వెంకటేశ్వరస్వామి ఆలయంలో నవంబర్ 22న దీక్షను ప్రారంభించి అక్టోబర్ 2న తిరుపతిలో దీక్ష విరమించారు. కల్తీ నెయ్యి వివాదంపై చంద్రబాబు సర్కార్ రాజకీయకక్షతో తమపై ఆరోపణలు చేసిందని వైసీపీ ఆరోపించింది. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందా? ఏపీలో ఎన్నికల ఫలితాలు వచ్చిన నాలుగు రోజులకే విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో రెడ్ బుక్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర నిర్వహించారు. ఈ సమయంలో నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించిన అధికారుల పేర్లను ఒక రెడ్ బుక్‌లో రాసుకుంటున్నానని లోకేష్ తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్ సీపీకి చెందిన నాయకులపై వరుసగా కేసులు నమోదయ్యాయి. లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైఎస్ఆర్ సీపీ విమర్శిస్తోంది. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్నారని వైఎస్ఆర్‌సీపీకి చెందిన నాయకులపై కేసులు నమోదయ్యాయి. సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నందిగం సురేశ్, వర్రా రవీందర్ రెడ్డి, ఇంటూరి రవికిరణ్ లపై కేసులు నమోదయ్యాయి. నందిగం సురేశ్, వర్రా రవీందర్ రెడ్డి, ఇంటూరి రవికిరణ్ లు అరెస్టయ్యారు. సినీ నటులు శ్రీరెడ్డి తనను క్షమించాలని సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. దర్శకులు రామ్ గోపాల్ వర్మపై వరుస కేసులు నమోదయ్యాయి. దీనిపై ఆయన కోర్టును ఆశ్రయించారు. వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా ఇంచార్జీ సజ్జల భార్గవ్ రెడ్డి తనపై నమోదైన కేసులపై కోర్టును ఆశ్రయించారు. జగన్- వైఎస్ షర్మిల ఆస్తుల వివాదం అసెంబ్లీ ఎన్నికల్లో అన్న జగన్ పై షర్మిల విమర్శలు చేశారు. ఎన్నికల తర్వాత వీరిద్దరి మధ్య ఆస్తుల వివాదం తెరమీదికి వచ్చింది. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో వాటాల బదిలీకి నేషనల్ కంపెనీస్ లా ట్రైబ్యునల్ లో జగన్, ఆయన భార్య వైఎస్ భారతి ఈ ఏడాది ఆగస్టు 27న పిటిషన్ దాఖలు చేశారు. ఈ కంపెనీలోని తన, తన భార్య వాటాలను అక్రమంగా తన తల్లి వైఎస్ విజయమ్మ పేరు మీదకు బదిలీ చేశారని ఆ పిటిషన్ లో ఫిర్యాదు చేశారు. 2019 ఆగస్టు 31న ఒప్పందం ప్రకారం విజయమ్మను ట్రస్టీగా ఉంచి ఆ ట్రస్ట్ ద్వారా షర్మిలకు కంపెనీ షేర్లు భవిష్యత్తులో బదిలీ చేయాలి. దీని మేరకు విజయమ్మకు కొన్ని షేర్లు గిఫ్ట్ గా ఇచ్చారు. కోర్టు అనుమతులు లభించిన తర్వాత ఈ షేర్లను బదిలీ చేయాలనేది జగన్ వాదన. అయితే తమ అనుమతి లేకుండానే గిఫ్ట్ డీడ్ ను ఎగ్జిక్యూట్ చేశారని జగన్ ఆ పిటిషన్ లో తెలిపారు. దీనిపై షర్మిల మండిపడ్డారు. ప్రతి కుటుంబంలో ఉండే గొడవలేనని జగన్ వ్యాఖ్యలు చేయడంపై ఆమె మండిపడ్డారు. ఎంత ప్రతి ఇంట్లో ఉండే గొడవలే అయితే తల్లిపై ఎవరైనా కేసు వేస్తారా అని ఆమె ప్రశ్నించారు. వైఎస్ విజయమ్మ పేరుతో విడుదల చేసినట్లుగా చెబుతున్న లేఖ అప్పట్లో చర్చకు దారి తీసింది. షర్మిల, జగన్ పిల్లలకు సమానంగా ఆస్తి దక్కాలనేది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమతమని ఆమె ఆ లేఖలో చెప్పారు. కాకినాడ పోర్ట్: 'సీజ్ ది షిప్' కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం తరలిస్తున్న స్టెల్లా నౌకను సీజ్ చేశారు అధికారులు. ఈ ఏడాది నవంబర్ 29న కాకినాడ పోర్టు నుంచి ఆఫ్రికాకు బియ్యం తరలిస్తున్న నౌకను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. బియ్యం అక్రమంగా తరలిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. సీజ్ ది షిప్ అని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నౌకలో 4 వేల టన్నుల బియ్యం ఉంటే.. 1320 టన్నుల బియ్యం రేషన్ బియ్యం అని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6న సిట్ ఏర్పాటు చేసింది. ఈ సిట్ కు వినీత్ బ్రిజ్ లాల్ చీఫ్ గా కొనసాగుతారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నమోదైన 13 ఎఫ్ఐ ఆర్ లపై ఈ సిట్ విచారణ చేయనుంది. కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు రేషన్ బియ్యం తరలింపులో ఎవరెవరు కీలకంగా వ్యవహరించారనే దానిపై సిట్ విచారణ చేయనుంది.

# ఆడబిడ్డల వివాహానికి చేయూత

## దాతృత్వం చాటుకుంటున్న జనసేన నాయకులు

**మహానంది డిసెంబర్ 26సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఆర్ఎస్ గాజులపల్లి గ్రామంలో ఆడబిడ్డల వివాహానికి జనసేన పార్టీ నాయకులు చేయూత అందించారు.



గురువారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య,జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆడబిడ్డల వివాహానికి, మూడు కుటుంబాలకు, పసుపు కుంకుమతో పాటు, రూ.3000 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు భోనాసి ప్రసాద్,సాయి, అలగాని సురేష్ గౌడ్, చిన్న కుళాయి వెంకటేష్ , శ్రీను,దీవన్,వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినా... మా పల్లె మారదా..!

## మా ఊరు జాలిమంచి గ్రామంలో సిసి రోడ్లకు గతి లేదా..!

**ఆదోని డిసెంబర్ 26 సూర్య న్యూస్** మండల పరిధిలో ని జాలి మంచి గ్రామంలో 6 వ వార్డ్ నందు సిసి రోడ్లు లేక దీన స్థితికి చేరుకుంది, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల



ప్రక్కగానే సిసి రోడ్లు లేక రోడ్లన్నీ మురుగు నీరుతో ప్రతిరోజు నిత్యం ప్రత్యక్షమవుతుంది ప్రభుత్వం మారింది మా జాలిమంచి గ్రామంలోని సిసి రోడ్లు ప్రతి వీధి,నిర్మాణం జరుగుతాయని ఆశతోనే ఉన్నారు. వీధి ప్రక్కలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాల పిల్లలు ఈ మురుగ నీరు ప్రవహించే దారి నుండే విద్యార్థిని విద్యార్థులు ప్రతి రోజు ఉదయం స్కూల్ నందు ప్రవేశించిన విశ్రాంతికి వదిలిన తప్పనిసరిగాఈ మురుగునూరు మధ్యలోనే, రాకపోకలు జరుగుతుంటాయి , అక్కడ ఉండే ఇన్ఫెక్షన్స్ సోకే ప్రమాదం ఉంది, దీన్ని గమనిస్తున్న మా సర్పంచ్ అయితేనేమి, ప్రభుత్వ అధికారులు అయితేనేమి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, గ్రామ ప్రజలకు శోచనయంగా ఉంది, మరి మార్పు ఎప్పుడో చూస్తున్న జాల్ మంచి గ్రామ ప్రజలు వాపోతున్నారు.

# సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు

**హొళగుంద డిసెంబర్ 26 సూర్య న్యూస్:** మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపిఐ) మండల కార్యదర్శి పెద్దహేట బి.మారెప్ప ఆధ్వర్యంలో సిపిఐ 100 సంవత్సరాల



వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా బస్టాండ్ లోని స్థానిక సిపిఐ పార్టీ జండా కట్ట వద్ద సిపిఐ జెండాను నాయకులు ఎగుర వేశారు. అనంతరం సిపిఐ కాలనీ నుండి ర్యాలీగా వాల్మీకి సర్కిల్ వద్ద పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.అలాగే సిపిఐ కాలనీలో కూడా సిపిఐ జెండాను ఆవిష్కరించారు.సిపిఐ పార్టీ పోరాటాల ద్వారా సాధించిన విజయాలను ప్రజలకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి రంగన్న,ఇబ్రహీం,వెంకన్న, హసేన్ భాషా, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, రమేష్, మహిళా సంఘం నాయకురాలు మీనాక్షి,జాహీదమ్మ,మున్ని, నెహ్రూన్ బీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ సమావేశం


## హాజరైనారు 24 బీసీ కులాల ప్రతినిధులు

**నెల్లూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్** నగరంలో గల ముత్తుకూరు రోడ్డు లో ఉన్న హొటల్ రాధా గెస్టిన్ లో ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ సమావేశము



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లాలో ఉండే 24 బీసీ కులాల ప్రతినిధులు హాజరైనారు.పై కార్యక్రమానికి జిల్లా బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ బుధవరపు బాలాజీ అధ్యక్షత వహించినారు.ప్రధాన అజెండా గురించి రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా అబ్జర్వర్ ధరణికోట లక్ష్మీనారాయణ నెల్లూరు పార్లమెంటు పరిధిలో గల7 నియోజకవర్గాల కమిటీలను ప్రతి యొక్క బిసి కులాల నుండి ఒక్కొక్కకన్వీనర్ను ఎన్నుకొని నియోజకవర్గ కమిటీలను పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు.నియోజకవర్గ కమిటీలు వారు మండల కమిటీలను గ్రామ కమిటీలను అన్ని కులాలను కలుపుకొని కమిటీ బాడీలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ సమన్వయ రాష్ట్ర కోకన్వీనర్ భాస్కర్ గౌడ్ బిసి నాయకులు వెంకట్రావు సోదరి దుర్గంపాటి పద్మజా, జిల్లా విశ్రాంత న్యాయమూర్తి సంజీవయ్య ఇరగరాజు శ్రీనివాసరావు,సోమ గోపాల్ నేత మన్నెం రాము గౌడ్, నల్లబోతుల వెంకటేశ్వర్లు,అల్లం రమణయ్య ఆచారి,మహమ్మద్ రఫీ బీసీ కులాల ప్రతినిధులు అందరూ బీసీ కుల గణన ఉద్యమానికి మద్దతు ఇస్తామని ముక్తకంఠంతో జేజేలు పలికినారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమి పూజ



**తొండూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గ0లోని తొండూరు మండలం పరిధిలోని ఇనగలూరు గ్రామంలో శ్రీ దత్తాత్రేయ,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు గురువారం తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి భూమి పూజ చేపట్టార్ను కార్యక్రమంలో తొండూరు మండల టీడీపీ ఇంచార్జ్ శివ మోహన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కదిరి దస్తగిరి రెడ్డి (బాబు) మొరంరెడ్డి హరికిషోర్ కుమార్ రెడ్డి గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాకాణి సర్టిఫై చేస్తే మందల శేషయ్య వ్యక్తిత్వం అమోఘమైపోతుందా

## వెంకటాచలం మండలంలో ఎక్కడ ఆరా తీసినా శేషయ్య పాపాలు బయటకి వస్తాయి

## కాకాణికి చిత్తశుద్ధి ఉంటే బాధిత మహిళను పలకరించిన తర్వాత మాట్లాడాలి

**నెల్లూరు డిసెంబర్ 25 సూర్య న్యూస్ :** మహిళను లైంగికంగా వేధించిన కేసులో అరెస్ట్ అయిన మందల శేషయ్య గురించి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం గా ఉన్నాయని బీసీ నాయకులు అన్నారు.శేషయ్య వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని, ఆయన వ్యక్తిత్వం అమోఘమని కాకాణి చెప్పడం చూసి వెంకటాచలం ప్రజలు నవ్వుకుంటున్నారు .కాకాణి సర్టిఫై చేస్తే శేషయ్య వ్యక్తిత్వం అమోఘం అయిపోతుందా.. దొంగల ముఠా నాయకుడు తన అనుచరులను మంచోళ్లను చెప్పక దొంగలని ఒప్పుకుంటాడా .గోవర్ధన్ రెడ్డి వీధుల్లోకి వచ్చి శేషయ్య మంచోడని గుండెలు బాదుకున్నంత మాత్రానా ఆయన మంచోడైపోతాడా .లైంగిక వేధింపులకు గురైన బాధితురాలికి అండగా నిలవాల్సిందిపోయి నిందితుడికి వత్తాసు పలకడాన్ని సర్వేపల్లి ప్రజలు చీదరించుకుంటున్నారు. కాకాణికి చిత్తశుద్ధి ఉంటే బాధిత మహిళను పలకరించిన తర్వాత మాట్లాడాలి.ప్రభుత్వ ఉద్యోగి అయిన ఒక మహిళ ఏ స్థాయిలో వేధింపులకు గురైవుంటే పోలీసులను ఆశ్రయించి గోడు వెల్లబోసుకుందోనని సామాన్యుడు కూడా ఆలోచిస్తున్నాడు .కాకాణి మాత్రం అవేమి పట్టించుకోకుండా తన దొంగల ముఠాలోని సభ్యుడిని వెనకేసుకురావడం దుర్మార్గం శేషయ్య చేసిన పాపాలు, అమాయకులను గురిచేసిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు అబద్ధాలను కాకాణి గోవర్ధన్ రెడ్డి తన పేటెంట్ గా మార్చుకున్నాడు.మందల శేషయ్య చేసిన పాపాలే ఆయన్ని ఈ రోజు శాపాలై వెంటాడుతున్నాయి. యాదవ సామాజికవర్గం వేధింపులకు గురవుతోందని కాకాణి అంటున్నాడు.2019 జూన్ లో సర్వేపల్లి గడ్డపై వైసీపీ పాలన మొదలైందే బీసీలపై వేధింపులు, కక్షసాధింపులతోనే అదే



సామాజిక వర్గానికి చెందిన నాపై గతంలో మూడు అక్రమ కేసులు బనాయించినప్పుడు యాదవులు గుర్తుకు రాలేదా...ఆ రోజు కాకాణి బుద్ధి ఏమైంది కాకాణి మీద, ఆయన అనుచరులపై లెక్కలేనన్ని కేసులున్నా రౌడీషీట్లు లేవు నా మీద మూడు అక్రమ కేసులు బనాయించి రౌడీషీటు ఓపెన్ చేసినప్పుడు కాకాణికి యాదవుల ప్రయోజనాలు గుర్తుకురాలేదా గతంలో పోలీసులను అడ్డుపెట్టుకుని వెంకటాచలం మండలంలో కాకాణి, ఆయన అనుచరులు చేసిన అవినీతి, అక్రమాలు, దందాలకు లెక్కేలేదు వెంకటాచలంలో ప్రజల మధ్యకు వెళ్లి ఆరా తీస్తే శేషయ్య చేసిన పాపాలన్ని తెలుస్తాయి..ఈ రోజు ఒక మహిళ ధైర్యంగా బయటకు వచ్చిన తనకు జరిగిన అన్యాయంపై పోలీసులను ఆశ్రయించారు...కానీ బయటకు రాని వారెందరో ఏదేని కష్టం, సమస్య వచ్చి శేషయ్యను ఆశ్రయిస్తే లైంగికంగా ఎలా వేధించాడో బాధిత మహిళలను అడిగితే చెబుతారు.. వెంకటాచలం పంచాయతీలోనే కాదు మండల పరిధిలో ఎక్కడ విచారించినా శేషయ్య వ్యక్తిత్వం ఏంటో తెలుస్తుంది. ఇప్పుడు గుండెలు బాదుకుని మాట్లాడుతున్న గోవర్ధన్ రెడ్డితో పాటు ఆయన శిష్యుడు శేషయ్య అక్రమ కేసులు బనాయించి జైలు పాల్జేసిన బాధితులు ఎందరోబీసీ వర్గానికే చెందిన యనమల రాజేంద్ర వైసీపీని వీడి టీడీపీలో చేరాడని అక్రమ కేసులు బనాయించి 50 రోజులు జైలులో పెట్టించారు.వైసీపీ పాలనలో ముగ్గురు అమాయకులను బలితీసుకున్న ఎస్సై కరిముల్లాపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి వత్తాసు పలికిన కాకాణి ఈ రోజు పోలీసు అధికారులను బెదిరించడం విచిత్రంగా ఉందన్నారు. గత ఐదేళ్లలో సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి అండ్ బ్యాచ్ చేసిన అవినీతి, అక్రమాలకు అంతే లేదు .అప్పట్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో రాజకీయంగా పోరాడే దమ్ము,ధైర్యం లేక అమాయకులైన కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్న కాకాణి ఈ రోజు గట్స్ గురించి మాట్లాడటం చూస్తే నవ్వొస్తోంది.కాకాణి ఇక గెలిచేది లేదు..పొడిచేదీ లేదు..ఇకనైనా ఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం మానుకోవాలని హితవు పలుకుతున్నాం.

# వంగవీటి రంగ ఆశయ సాధన ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**గన్నవరం డిసెంబర్ 26 సూర్య న్యూస్** దివంగత నేత వంగవీటి మోహన్ రంగ వర్ధంతి కార్యక్రమంలో నియోజవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు గన్నవరం నియోజకవర్గంలో పలుచోట్ల నిర్వహించిన దివంగత నేత స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ 36వ వర్ధంతి కార్యక్రమాల్లో శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు విజయవాడ రూరల్ మండలం రామవరపుపాడు గ్రామంలోని అంకిత అపార్ట్మెంట్స్ వద్ద ఏర్పాటు చేసిన రంగ విగ్రహానికి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం రామవరప్పాడు ఎస్ సి ఆర్ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కూటమి నాయకులతో కలిసి ఆవిష్కరించారు అనంతరం పూలమాలలు వేసి వంగవీటి రంగాకు ఘన నివాళులు అర్పించారు.

# ఘంటా వెంకటప్పయ్య మెమోరియల్ షటిల్ డబుల్ టోర్నమెంట్

**నందిగామ డిసెంబర్ 26 సూర్యన్యూస్ :** ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో తేదీలు 2024 డిసెంబర్ 28, 29 తేదీలలో మునగచర్ల పంచాయితీ కార్యాలయలో టోర్నమెంట్ జరుగుతుంది కావున టోర్నమెంట్లో పాల్గొనవలసిన వారు ఎంట్రీ ఫీజు 250 రూపాయలు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు. మొదటి బహుమతి.%=ా%. 7116/-చిరుమామిళ్ళ నరసింహయ్య వెంకట్రావమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకటనారాయణ.రెండవ బహుమతి.Rs. 5116/-చిరుమామిళ్ళ శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజేష్.మూడవ బహుమతి = Rs. 4116/-రాటకాండ్ దుర్గాప్రసాద్ (బాబు) నాల్గవ బహుమతి : Rs. 3116/-తాళ్లూరి భద్రయ్య Rs. 2516/-వడ్డెంపూడి పిచ్చయ్య, వెంకట్రావమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు బేస్ట్ టీం రూ.2116/-ఎంట్రీ ఫీజు-250/-చిరుమామిళ్ళి విశ్వనాథం జ్ఞాపకార్థం వారి కుమారుడు రమణప్రతాప ఎంట్రీలు చివరి తేది : 27-12-2024 సాయంత్రం గం? 5ల లోపు.ఘంటా వెంకటప్పయ్య మెమోరియల్- మునగచర్ల. గ్రామ పెద్దల మరియు ప్రజల సహకారములతో నిర్వహించడం జరుగుతుంది. 9059747407, 9948246779 ఈ నెంబర్లకు సంప్రదించండి.

## మద్యం క్వార్టర్ పై ఎమ్ఆర్పి కంటే 40 నుండి 50 రూపాయలు

# ఎక్కువ అమ్ముతున్న వ్యాపారులు

## ప్రజలను ఆర్థికంగా,ఆరోగ్య పరంగా దెబ్బతీస్తున్నా పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

## ఎమ్మార్పీ కంటే ఎక్కువ అమ్మితే షాపులను బందు పెడతాం

## న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ

**మహబూబాబాద్ డిసెంబర్ 26 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో 250 బెల్టు షాపులను నడిపిస్తూ మద్యం వ్యాపారులు అడ్డూ అదుపులేని దోపిడీకి పాల్పడుతున్నారని,




ఒక్కో క్వార్టర్,బీరు సీసాలపై ఎమ్మార్పీ ధర కంటే 20నుండి 30 రూపాయలు అదనంగా తీసుకొంటున్నారని,బెల్టు షాపులవాల్లు దీనిపై మరో 20 రూపాయలు వసూలు చేస్తున్నారని సిపిఐ(ఎమ్ఎల్) న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ ఆరోపించారు. ఈరోజు కంబాలపల్లిలో బెల్టు షాపులను రద్దు చేయాలని కోరుతూ మహిళలతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మురళీకృష్ణ ప్రసంగిస్తూ జిల్లాలో ఎక్కడా లేనివిధంగా బయ్యారం గార్ల మండలాల్లో మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ప్రజలను విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారని,గ్రామాల్లో క్వార్టర్ బాటిల్ కు ఎమ్మార్పీపై అదనంగా 50రూపాయల వరకు వసూలు చేస్తున్నా జిల్లా లోని ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవటం లేదని అన్నారు. తక్షణమే ఎక్సైజ్ అధికారులు స్పందించి మద్యాన్ని ఎమ్మార్పీ ధరకే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బయ్యారం మండలంలో 250 బెల్టు షాపులు నడిపిస్తూ రోజూ ఆటోలతో బే ఫికర్ గా వాటికి మద్యం సరఫరా చేస్తున్నారని,లైసెన్స్ షాపులోనే ఒక్కో క్వార్టర్ బాటిల్ పై ఎమ్మార్పీ కంటే 25 రూపాయలు అదనంగా తీసుకొంటున్నారని అన్నారు.మద్యం వ్యాపారుల అక్రమ దోపిడీని అరికట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేకపోతుల నాగేశ్వరరావు,బానోత్ నర్సింహ, గంగారపు బిక్షపతి, చింతా క్రిష్ణ, చంద్రయ్య, భూక్యా రాము,కుక్కమూడి జనార్దన్, పూనెం వెంకటేశ్వర్లు కంబాలపల్లి గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# అసైన్మెంట్ భూములను కొనడం అమ్మడం నేరం..!

## మునుముందు రెవెన్యూ సమస్యలు పరిష్కారం..!...నియోజకవర్గ వ్యాప్తంగా 700 రెవిన్యూ సమస్యలు..!

## శ్రీ రామాలయం స్లాబ్ పనుల పరిశీలనలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**వింజమూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** అసైన్మెంట్ భూములను కొనడం అమ్మడం నేరమని, నియోజకవర్గ వ్యాప్తంగా 700 రెవిన్యూ సమస్యలు, నా దృష్టికి వచ్చాయని మునుమందు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం వింజమూరు మండలం శంకవరం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాద్రిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయం స్లాబు నిర్మాణానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కొబ్బరికాయ కొట్టి పనిని ప్రారంభించారు. అనంతరం స్లాబ్ పనులను పరిశీలించారు. బీసీలు నిర్మించుకుంటున్న ఈ రామాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి సుమారు పది లక్షల రూపాయలు ఎండోమెంట్ ద్వారా నిధులు వచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఎండోమెంట్ వారి పర్యవేక్షణలో, వారి కొలతల ప్రకారం నిర్మాణం జరుపుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, కొంతమంది ప్రభుత్వ భూములను, పట్టాలు పొంది అమ్ముకుంటున్నారని, మా పొలాలను కూడా వారు అమ్ముకున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,





అసైన్మెంట్ భూములు మరియు ప్రభుత్వ భూములను అమ్మడం కొనడం నేరమని, అటువంటివి జరిగి ఉంటే సహించేది లేదన్నారు. చట్టపరమైన చర్యలకు సిఫారసు చేస్తానని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా 700 రెవిన్యూ సమస్యలు నా దృష్టికి వచ్చాయని, మునుముందు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని, మన నియోజకవర్గంలో కూడా రెండు మూడు నెలల కాల వ్యవధిలో పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తామని తెలిపారు. యువకులు మహిళలు ఉద్యోగాలు చేస్తేనే కుటుంబాలు బాగుంటాయని, తద్వారా రాష్ట్రం బాగుపడుతుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 150 చెరువులలో వర్షపు నీరు చేరిందని, మెట్ట ప్రాంతానికి ఇది ఒక శుభ పరిణామం అని తెలిపారు. కనుక నాయకులు అధికారులు సమిష్టిగా కృషిచేసి సమస్యలు పరిష్కరించు కుంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడదామని పిలుపునిచ్చారు. అంతకు మునుపు విశ్రాంతి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కే మాశిలామణి మాట్లాడుతూ, పాలకుడు కాకుండా సేవకుడు మన ప్రాంతానికి వచ్చాడని, ఇది మన అదృష్టం అన్నారు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఎమ్మెల్యే కాకమునుపే తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసిన సేవా తత్వరుడు అన్నారు. కనుక మన సమస్యలను నేరుగా ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంకినపల్లి ఓబుల్ రెడ్డి శంఖవరం మరియు వెంకటాద్రిపాలెం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ముందుగా
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తెలియజేసిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి రాష్ట్ర కాపు జేపీసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు**

**కాకినాడ / జగ్గంపేట డిసెంబర్ 26 సూర్య న్యూస్** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి




సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి, రాష్ట్ర కాపు జేపీసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు, అనంతరం కాకినాడ లీలా కృష్ణ ఎంటర్ప్రైజెస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎమ్మెల్యేకు అభినందన సత్కారం నిర్వహించి 2025 సంవత్సరంలో ఆయన తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులతో ఈ రాష్ట్రానికి ఎంతో సేవ చేయాలనిజగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన నాయకత్వంలో మేమందరం ప్రజాసేవలో ముందుకు నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దు నూకరాజు, పేపకాయల నానాజీ, గొల్లపల్లి లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం
# వేడుకగా జరుపుకుందాం

**: డిసిసి అధ్యక్షుడు ఇనాయతుల్లా**

**హిందూపురం డిసెంబర్ 26సూర్య న్యూస్ :** ఈ నెల 28 న భారత దేశం వ్యాప్తంగా జరుపుకోనున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శ్రీ సత్య సాయి



జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేడుకలు జరుపుకోవడానికి సిద్ధం కావాలని డిసిసి అధ్యక్షులు యం. యచ్ ఇనాయతుల్లా గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ, మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక వేడుకలా జరుపుకోవాలని పేర్కొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భారతదేశంలోని ఒక ప్రధాన రాజకీయపార్టీయని 1885 డిసెంబరు 28 న స్థాపితమైన కాంగ్రెస్ పార్టీ ఆసియా, ఆఫ్రికాల్లో విస్తరించి, బ్రిటిష సామ్రాజ్యంలో ఉద్భవించిన తొట్టతొలి ఆధునిక జాతీయవాద పార్టీయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ప్రజలకు,నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు ముందస్తు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం కు ప్రతి ఒక్క కార్యకర్త, ప్రతి ఒక్క నాయకుడు, పార్టీ అభిమానులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## సిపిఎం పార్టీ 23వ జిల్లా మహాసభలను
# జయప్రదం చేయండి


**హొలగుంద డిసెంబర్ 26 సూర్య న్యూస్:** ఈనెల డిసెంబర్ 29వ తేదీ 30వ తేదీలలో ఎమ్మిగనూరులో జరుగు సిపిఎం పార్టీ 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని



మండల సిపిఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి హను మంతు అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరించటం జరిగిందని అలాంటి హక్కుల పోరాటం కోసం ప్రభుత్వ రంగాలన్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ కార్మికులకు రక్షణ కవచంగా ఉన్నటువంటి 44 కార్మిక కోడ్లను పూజించి నాలుగు లేబర్ కోట్లుగా చేసి యజమానులకు అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను చేస్తున్నాయని ఆ చట్టాలను వెంటనే రద్దు పరచాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే సమస్యలను పక్కదారి మళ్లించడం కోసం మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య ఐక్యతను ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే ప్రాజెక్టులు పరిశ్రమలు ఉపాధి యువతి యువకుల ఉద్యోగ అవకాశాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా రైతులకు రుణమాఫీ నిత్యావసర వస్తువుల ధరల్లో తగ్గించాలని కరెంటు చార్జీలు తగ్గించాలని ప్రజలపై ప్రభుత్వాలు వేస్తున్న భారాన్ని వెంటనే రద్దు చేయాలని ఇందుకోసం సిపిఎం పార్టీ ఏం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో జరగబోయే జిల్లా మహాసభలను కార్మిక కర్షక రైతు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు వెంకటేష్ సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు రైతు సంఘం అధ్యక్షులు రవికుమార్ పంపాపతి హమాలీలు నాగరాజు ఉలిగయ్య సలీం తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీ కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం డిశంబర్ 26 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషరూపం వెనక స్త్రీ రూపం కలిగి నిత్యం కాల మధ్య నుండి ఎప్పుడు గంగ ప్రవహించి




స్వయంభుగా వెలసిన ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చెందిన కోదండరామ సత్యనారాయణ రాజు వారి సతీమణి లక్ష్మి దుర్గ దంపతులు కలిసి ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ గోపాల స్వామి వారిని దర్శించుకొని అన్నదాన పథకమునకు రూ. 18,000 లు సమర్పించియున్నారు. ఆలయ ఈ ఓ భాగవతుల వెంకటరమణమూర్తి దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ శాఖ, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తీవ్రవాద స్వాతంత్ర్య సేనానిగా ప్రసిద్ధి పొందిన గొప్ప దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ జయంతి వేడుకలు అదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) లో జరిగాయి. ఉద్దమ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసిన డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఉధమ్ సింగ్ గదర్ పార్టీకి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు జలియన్ వాలాబాగ్ మారణకాండకు ప్రతీకారంగా లండన్‌లో మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్ ఓ డయ్యర్ ను చంపిన దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డాక్టర్ అడ్డాల.




సత్యనారాయణ మాట్లాడుతూ జలియన్వాలాబాగ్ దురాకాండ సూత్రధారి జనరల్ ఓ డయ్యర్ ను చంపి దేశభక్తిని చాటుకున్న విప్లవ వీరుడు, జాతి గర్వించదగ్గ దేశభక్తుడు ఉద్దమ్ సింగ్ అని అన్నారు. మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులు,మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు, మనకు అన్నం పెట్టే రైతు మన దేశానికి సరిహద్దుల లో వారి ప్రాణాలు పణంగా పెట్టే జవానులే మనకు నిజమైన హీరోలని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన యూరాలజిస్ట్ డాక్టర్ హర్ష మాట్లా డుతూ యువత గుండెల నిండా దేశభక్తి కలిగి ఉండాలని స్వాతంత్ర సమరయోధులను స్మరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్య నారాయణ, ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో
# భూ సమస్యలకు పరిష్కారం

**హొళగుంద డిసెంబర్ 26సూర్య న్యూస్:** భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులతో పరిష్కారం జరుగుతుందని రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం





చేసుకోవాలని తహసిల్దారు సతీష్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దారు కార్యాలయం వద్ద వీఆర్వో తిప్పన్న ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో పలువురు రైతులు తమ భూ సమస్యలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని తహసీల్దారు సతీష్ కు వినతి పత్రాలను అందించారు. అలాగే తెదేపా నాయకులు పంపాపతి, ఎర్రిస్వామి తదితరులు స్థానిక అగ్రహారం ఆంజనేయ స్వామి దేవాలయ భూముల్లో వ్యవసాయం ఏ రైతు చేస్తున్నారు వారు సరియైన సమయంలో దేవాదాయ శాఖకు పన్నులు పొలం గుత్త వంటి వాటిని ఇస్తున్నారా లేదా అని దేవాదాయ శాఖ అధికారి నరేంద్రను ప్రశ్నిస్తూ దీనికి సంబంధించిన వినతి పత్రాన్ని అందించారు. అలాగే మిగులు భూముల సమస్యలను సైతం రెవిన్యూ సదస్సులో పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యల పై పలువురు రైతులు తహసిల్దారుకు తమ అర్జీలను అందించి సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు నిజాముద్దీన్, దేవాదాయశాఖ అధికారి నరేంద్ర, ఫారెస్ట్ అధికారి విమల్ కుమార్ ,వీఆర్వోలు హనుమంతు, నాగరాజు, దామోదరం, సురాంజి, సర్వేయర్లు శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను
# జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్**

**దేవనకొండ డిసెంబర్ 26 సూర్య న్యూస్:** ఈనెల 29,30 తేదీలలో ఎమ్మిగనూరు పట్టణంలో జరుగు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం 23వ జిల్లా మహాసభలను జయప్రదం



చేయాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్ ప్రజానీకాన్ని కోరారు. గోడ పత్రికలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజానీకం మరియు రైతాంగం, ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు సిపిఎం పార్టీ గా గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిందని ప్రధానంగా సాగునీరు, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజల మౌలిక సదుపాయాలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు నాణ్యమైన విద్య అందరికీ సమాన హక్కులు వివక్ష పైన అదేవిధంగా ప్రభుత్వాలు అను సరిస్తున్న ప్రైవేటీకరణ ప్రజా వ్యతిరేక విధానాల పైన అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఈ జిల్లా ప్రజానీకం యొక్క సమస్యలపై విస్తృత ఆందోళన రూపకల్పనకే జరుగు మహాసభలను జయప్రదం చేయాలని మొదటి రోజు బహిరంగ సభ కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ గారు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి గారు వెంకటేశ్వర్లు గారు హాజరవుతున్నారని మహాసభల జయప్రదం చేయాలని మండల ప్రజానీకం కు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుల అశోక్ కోటకొండ నాయకులు అస్లాం భాషా ,సుభాన్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ శతజయంతి వేడుకలు

**దేవనకొండ డిసెంబర్ 26 సూర్య న్యూస్:** పేద ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నిర్వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ, భూమికోసం భుక్తి కోసం,అణగారిన వర్గాల విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసారావు లు తెలి పారు. సిపిఐ శతజయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ముందుగా వంద జండాల తో ర్యాలీ నిర్వహిస్తూ, బాణాసంచా కాలుస్తూ,నినాదాలు చేస్తూ, బస్టాండ్ మీదుగా సిపిఐ కార్యాలనికి చేరుకొని అక్కడ పార్టీ అరుణ పతాకాన్ని సీపీఐ సీనియర్ నాయకులు కే. మద్దిలేటి శెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26 కాన్పూర్ లో ఆవిర్భవించిన సీపీఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అని కొనియాడారు. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, తర్వాత సీపీఐ మాత్రమేనని తెలిపారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బజారి, నరసింహులు, ప్రసాదు, నాగేశ్వరరావు, కొండన్న, రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు కండప్ప,రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు, హరిచంద్ర, కృష్ణ, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు విజయలక్ష్మి, శ్రీదేవి, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బడే సాహెబ్, రామ్ లక్ష్మణ్, హమాలి యూనియన్ నాయకులు నాగరాజు, మునిస్వామి ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు లేని రహదారులను ప్రయాణికులకు
# అందించడమే లక్ష్యం

**రహదారుల మరమ్మత్తు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం ఆలమూరు డిశంబర్ 26సూర్య న్యూస్ :** గుంతలు లేని రహదారులను సంక్రాంతి పండుగ వచ్చే ముందు ప్రయాణికులకు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని






కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ నుండి వెదురుమూడి రహదారి మరమ్మతు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సత్యానం దరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ చేతకాని పాలనతో రహదారులు అధ్వానంగా మారా యని అన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మన ప్రజా ప్రభుత్వం అయిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్కటిగా అభివృద్ధి చేస్తూ తక్షణం ప్రజా రవాణాకు గుంతలు లేని రోడ్లను ప్రజలకు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఆ దిశగా పనులు వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. సంక్రాంతి పండుగకు ముందుగా గుంతలు లేని రోడ్లను ప్రయాణికులకు అందిస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**వేంపల్లె డిసెంబర్ 26 సూర్య న్యూస్:** రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముత్తుకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామ సభలో దాదాపు 700 ఎకరాలకు ఓన్ బి ఆడంగల్ రావడం లేదని తహశీల్దార్ హరినాథ్ రెడ్డి దృష్టికి రైతులు తెచ్చారు. ఓన్ బీ, ఆండగల్ రాని కారణంగా ఇన్సూరెన్స్ కు చెందిన భీమా చెల్లించేందుకు రైతులు అవస్థలు పడుతున్నారని పక్కిరా రెడ్డి, లక్ష్మి నారాయణతో పాటు పలువురు రైతులు గ్రామ సభలో అధికారులకు తెలిపారు. అలాగే క్రాఫ్ రుణాలకు రెన్యూవల్ చేయాలన్నా రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే వలన రైతులకు ఇబ్బందులు వచ్చినట్లు చెప్పారు. భూ సర్వే చేసి గత ప్రభుత్వం రైతుల మధ్య మనస్పర్థలు వచ్చే విధంగా చేయడం జరిగిందని చెప్పారు. రైతుల సమస్యలు పరిష్కారం



చేసేందుకు గ్రామాల్లో రెవెన్యూ సభలు పెట్టి రైతుల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో సిఎం చంద్రబాబు రెవెన్యూ అధికారులను గ్రామాలకు పంపినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులకు ఉన్న సమస్యలకు పరిష్కారం ఉంటుంది చెప్పారు. రెవెన్యూ అధికారులు కూడ రైతులు ఇచ్చిన పిర్యాదులను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రేమ, ఆప్యాయతతో రైతులను రెవెన్యూ సిబ్బంది పలకరించాలి వారి సమస్యలను వినాలని కోరారు. అనంతరం తహశీల్దారు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 1 తర్వాత రైతులు పిర్యాదు చేసిన సమస్యలకు పరిష్కారం చూపుతామని చెప్పారు. అలాగే రెవెన్యూ సిబ్బందికి రైతులు కూడ సహకరించాలని చెప్పారు. భూ సమస్యలు ఉన్నప్పుడు రైతులు కూడ సహకరిస్తేనే త్వరితగతిన సమస్యలు పరిష్కరం అయ్యేందుకు అవకాశం ఉందని చెప్పారు. ప్రతి రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం రైతులు భూ సమస్యలకు చెందిన వినతిపత్రాన్ని తహశీల్దార్ హరినాథ్ రెడ్డికి అందజేశారు. ఈ గ్రామ రెవెన్యూ సదస్సులో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నామా వేమా కుమార్, దక్కా రమేష్, గ్రామ రైతులు పక్కిరారెడ్డి, లక్ష్మి నారాయణ, జయరాం, శ్రీనువాసులురెడ్డి, రోషిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సర్వేయర్ గంగయ్య, విఆర్ఓలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## నేడు నిర్వహించ నున్నా రక్తదాన శిబిరాన్ని
# విజయవంతం చేయండి

**పాడేరు డిసెంబర్ 26సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గల స్థానిక కాఫీ హౌస్ లో నేడు (శుక్రవారం) మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని





తామంతా హాజరై విజయవంతం చేయాలని సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, డీఎస్పీ ప్రమోద్ కుమార్ లను రెడ్ క్రాస్ బృందం కోరారు. జిల్లాలో రక్తపు నిలువలు లేకపోవడంతో అత్యవసర సమయంలో రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దానిని అధిగమించేందుకు జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్, సంయుక్త కలెక్టర్, రెడ్ క్రాస్ చైర్మన్ అభిషేక్ గౌడ్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ ఆదేశాల మేరకు అత్యవసర రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్ని శాఖల ఉద్యోగులు సహకరించాలని కోరారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అపోహలకు తావు లేకుండా విరివిగా దాతలు ముందుకు రావాలని కోరారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి సహకరించి రక్తదాన శిబిరాలు విరివిగా ఆయా శాఖాలవారీగా జిల్లాస్థాయి ఉన్నతాధికారులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్యం అందక రక్తపు నిలువలు లేక స్థానిక గిరిజన రోగులు మృత్యువాత పడకుండా రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. అలాగే సభ్యత్వ నమోదు చేసుకుని రెడ్ క్రాస్ సొసైటీ కి విరాళాలు అందించాలని దాతలకు కోరారు. జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సహాయ సహకారాలతో నూతన కార్యవర్గం ఉత్సాహంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రజలందరూ సహకరించి రెడ్ క్రాస్ సొసైటీని ఏజెన్సీలో మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగరాజు, కోశాధికారి సూర్యారావు, సభ్యులు రవి, జిల్లా కోఆర్డినేటర్ లోహితస్, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లను విధుల్లో తీసుకోవాలి

### బకాయి పడ్డ 7 నెలాల వేతనాలు చెల్లించాలి

**పాడేరు డిసెంబర్ 26సూర్య న్యూస్:** వాలంటిర్లను విధుల్లో తీసుకొంటూ, గత ప్రభుత్వ పాలన సమయంలో పనిచేసిన బకాయి పడ్డ 7 నెలాల వేతనాలు చెల్లించాలనీ, అలాగే



ఎన్నికలసమయంలో చంద్ర బాబు నాయుడు వాలంటీర్ లను అధికారంలో రాగానే 10వేల వేతనం చెల్లిస్తామని ఇచ్చిన హామీ అమలుచేస్తు తక్షణమే వీరిని విధులకు తీసు కోవాలని అల్లూరి జిల్లా వాలం టీర్ల సంఘం గౌరవాధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఆర్ టి సి కంప్లెక్ ఆవరణ ముందు వాలంటీర్స్ 3 రోజుల పాటు తలపెట్టిన నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై దీక్ష శిబిరంలో వాలంటీర్స్ లను పూలదండలు వేసి దీక్ష శిబిరంలో కూర్చో బెట్టి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాలంటీర్స్ నీ తిరిగి విధుల్లో తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోనలు నిర్వహిస్తామని,వాలంటీర్ల మీద రాజకీయ కక్షలు వద్దని, రెండు లక్షల 50 వేల మంది నిరుద్యోగులు ఉన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం మర్చిపోకూడదని , అదే 2 లక్షల 50 వేల మంది వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అనుకుంటే ఎన్నికల్లో ఎందుకు వైసిపి ప్రభుత్వం ఓటమి పాలైందని గుర్తు చేశారు, గత వైసిపి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ పెట్టి చాలా తక్కువ జీతాలు ఇచ్చి వేట్టి చాకిరి చేయించుకున్నారని మండి పడ్డారు, 10 వేల జీతంతో వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తానని ఎన్నికలో మనోపేస్టులో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు, ఇచ్చిన హామీ అమలుకాకపోవడాన్ని నిరసిస్తూ మూడు రోజులు దీక్షలు కొనసాగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎల్ .సుందర్ రావు, గ్రామ వార్డు వాలంటీర్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,ప్రసాద్, కొండబాబు, అన్ని మండలాల అధ్యక్షులు సురేష్ కుమార్, ఉప అధ్యక్షులు సత్యారావు, వాసు, కార్యదర్శి సింహాచలం, రమణ, మంజు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట మండలంలో 1/70 చట్టం పటిష్టంగా
# అమలు చేయాలి

### అక్రమ ఇల్లు నిర్మాణాలపై తహశీల్దార్‌కు వైస్ ఎంపీపీ పిర్యాదు


**పాడేరు డిసెంబర్ 26సూర్య న్యూస్ :** హుకుంపేట మండలం కేంద్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న గిరిజనేతర అక్రమ కట్టడాలపై హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి



కొండలరావు స్థానికతహశీల్దార్ ప్రకాష్ కు ఫిర్యాదు చేశారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ ,వెంటనే ఆర్ ఐ సీతమ్మ,వీఆర్ఓ రత్న కుమారి,సర్వేయర్ కృష్ణ కుమార్ , వీ ఆర్ ఏ సంపత్ లను, హుకుంపేట ప్రధాన కేంద్రంలో... గిరిజనేతరులు ఎక్కడెక్కడ అక్రంగా ఇల్లు,షాపులు కడుతున్నారో, తక్షణమే వెళ్లి సర్వేచేసి నిలిపివేయాలని, అలాగే వారికి నోటీసులు ఇవ్వాలని , ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియాలో హుకుంపేట మండల కేంద్రంలో గిరిజనేతరలా అక్రమంగా ఇల్లు,షాపులు,అంతస్తులు, భవనాలు, కడుతున్నాదాన్ని వరుస కథనాలు వస్తున్నాప్పటికీ, 1/70 చట్టం,పెసా చట్టాలను తుంగలోకి తొక్కుతూ... గిరిజనేతరులు అక్రమ కట్టడాలు కడుతున్న అధికార్లు ఎందుకు చర్యలు తీసుకోలేదో అర్థం కావడం లేదని ఆ ఆవేదన వ్యక్తం చేశారు, నేను ఇదే అంశంపై ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించిన తహశీల్దార్ ,అక్రమాల పై చర్యలకు ఉపక్రమించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఒకవేళ చర్యలు తీసుకోకపోతే గిరిజన చట్టాలు,హక్కులు కాపాడు కునేందుకు గిరిజన ప్రజల తో కలిసి రాబోయే రోజుల్లో భారీ ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేయడం ఖాయమని హెచ్చరించారు , కాగా గతంలో కొన్ని అక్రమ కట్టడాల ను పాడేరు ఐటీడీఏ పి ఓ, ఎస్.డి.సి నేరుగా హుకుంపేట వచ్చి...చూసి కూల్చి వేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, హుకుంపేట రెవెన్యూ వారూ తూతూ మంత్రంగా స్పందించడం, వాటిపై చర్యలు తీసుకోక పోవడానికి గల కారణ మేమిటో అర్థం కావడం లేదని అన్నారు. హుకుంపేట మండల కేంద్రంలో గిరిజనులకు ఒక న్యాయం, గిరిజనేతరులకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. సంబంధిత అధికారులు అక్రమ కట్టడాలు నిలిపివేసి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హిందూపురం డిసెంబర్ 26సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని సిపిఐ కాలనీల నందు ఘనంగా 100వ సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సిపిఐ హిందూపురం పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్ మాట్లాడుతూ సిపిఐ 1925వ సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ నందు ఏర్పాటయి వంద సంవత్సరాలు లోకి అడుగు పెట్టినందుకు అప్పటినుండి ఇప్పటివరకు కార్మికులు, రైతులు, పేద ప్రజల సమస్యల పైన రాజీ లేనటువంటి పోరాటాలను నిర్వహించి లక్షలాది ఎకరాలను భూమిని పేదలకు పంచినటువంటి చరిత్ర సిపిఐకి దక్కిందని, భూ పంపిణీ కార్యక్రమాలను చేపట్టాలని పెద్ద ఎత్తున ప్రభుత్వాలపై పోరాటం ద్వారా ఒత్తిడి తేచ్చి ఆకార్యక్రమాల్ని చేపట్టే విధంగా సిపిఐ చేసిందని ఎంతో చరిత్ర కలిగినటువంటి



పోరాటాలకు నాయకత్వం వహించిన చరిత్ర సిపిఐకి ఉన్నదని దేశ స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ తెల్ల దొరలను దేశం పొలిమేరల నుండి తరిమికొట్టడానికి, భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ స్వాతంత్ర పోరాటంలో పిలుపునిచ్చిందని, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు కూలి రేట్లు పెంచాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిత్యవసర ధరలు తగ్గించాలని, కుల వివక్షతకు వ్యతిరేకంగా, మత కల్లోలాలకు వ్యతిరేకంగా నిత్యం పోరాడుతున్నదని సిపిఐ నాయకులు తెలిపారు. సిపిఐ పార్టీలో పనిచేసిన అమరవీరుల యొక్క త్యాగాలను వారి యొక్క ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు బాబు,చౌళురు రవికుమార్, సమీవుల్లా, కమల్ భాష, చలపతి,నాయకులు నౌషాద్, జియా జిలాన్, చాంద్ బాషా, శ్రీనివాసులు, లింగప్ప, సాబీరా, మున్ని, ముంతాజ్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జిలు పై
# నిరసన కార్యక్రమం

**హిందూపురం డిసెంబర్ 26సూర్య న్యూస్ :** వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, కూటమి ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీల పై నిరసన వ్యక్తం చేస్తూ, నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది .కావున మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జులు, మండల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, పార్టీ అనుబంధ విభాగ నాయకులు, కార్యకర్తలు, వైసిపి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలె నని ఇంచార్జి దీపిక తెలిపారు.కావున పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## శ్రీ మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా
# పడిపూజ కార్యక్రమం



**గోరంట్ల డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసుకున్న సన్నిధానంలో సి.కె తిప్పన్న గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం మహా పడి పూజ భజన అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాలవేసిన మాల దీక్ష దారులకు గత నెల 15వ తారీకు నుండి అన్నదాన కార్యక్రమం నేటికీ మండల కాలం పూర్తయినందున మహా పడిపూజ, భజన కార్యక్రమం,అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున శ్రీ మణికంఠ సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మణికంఠ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ సీకే తిప్పన గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ మణికంఠ సేవా సమితి ఏర్పాటు చేసుకున్నామని ఈ సేవా సమితి ద్వారా ఏడాది మొత్తం పలు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మణికంఠ సేవా సమితి సభ్యులు, అయ్యప్ప దీక్ష దారులు,మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమసమాజ స్వప్నానికి వందేళ్లు

**చిలమత్తూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ జాతీయ రహదారి సమీపంలో శ్రీ వినాయక ఆటో యూనియన్ (ఏఐటీయూసీ)



ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆవిర్భవించి సమ సమాజ స్వప్నానికి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరెడ్డి నేతృత్వంలో సిపిఐ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఏర్పడి 100 వార్షికోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు, దేశంలో వందేళ్లు చరిత్ర కలిగినదంటే సిపిఐ మాత్రమే అన్నారు సీపీఐ పేదల భూముల కోసం, భుక్తి , విముక్తి కోసం పోరాటాలు చేసిందన్నారు ,స్వాత్రంత్ర అనంతరం కూడా సీపీఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేసి కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, త్యాగాలను నేటి తరం కూడా తెలుసుకొనేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు రవి, పురుషోత్తం, నాగిరెడ్డి ,రాజు ,రాఘవేంద్ర, శ్రీనివాసులు, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ఫెడ్ ద్వారా కందుల కొనుగోలు...
# వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్

**సి.బెలగల్ డిసెంబర్ 26 సూర్య న్యూస్** మండలంలోని గుండ్రేవుల గ్రామం నందు పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వము ఖరీఫ్లో సాగు చేసినటువంటి కందులను బహిరంగంగా మార్కెట్లో ఉన్న ధరకు మార్క్ఫెడ్ కందులను కొనుగోలు చేస్తుంది అని వ్యవసాయ అధికారి తెలియజేశారు. దీనికి సంబంధించినటువంటి గోనె సంచులు మరియు రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని వ్యవసాయ అధికారి తెలియజేశారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా







రైతులు కందుల కొనుగోలుకు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో ని ఆర్ఎస్కే ఇన్చార్జి లకు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. గుండ్రేవుల గ్రామం నందు సాగు చేస్తున్నటువంటి మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న లో ప్రస్తుతం కత్తెర పురుగు నివారణకు ఎకరంనకు ఒక లీటర్ నీటికి 5 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా ఒక లీటర్ నీటికి 3 ఎం ఎల్ స్పైనోసాడ్ ద్రావణాన్ని కలిపి పిచికారి చేయడం వల్ల కత్తెర పురుగు నివారణను నివారించుకోవచ్చు అని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో హిమబిందు సంధ్యారాణి ఎంపీఈఓలు సోమేశ్వరి రైతు సోదరులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా రంగా వర్ధంతి-భారీ ర్యాలీ

**జగ్గయ్యపేట డిసెంబర్26 సూర్యన్యూస్** నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి పేటలో ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయ భాను పట్టణంలోని కోదాడ రోడ్డులో ఉన్న రంగా విగ్రహం వద్దకు భారీ ర్యాలీతో వెళ్ళి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని, ఆయన అన్నీ వర్గాలకు చెందిన ప్రజా నాయకుడని, రాజకీయాలలో ప్రవేశించిన అనతి కాలంలోనే మోహన రంగా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలలో



తనకంతూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారని, రాజకీయ ప్రత్యర్థుల కుట్రల వల్ల ఆయన అందరికీ దూరం అయ్యారని తెలిపారు.మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, కౌన్సిలర్ కొలగాని రాము, జనసేన నాయకులు ఆవాల భవానీ ప్రసాద్, మాజీ ఎంపిపి మాతంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వంగవీటి రంగా ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉంటారని, మూడు ఏళ్లు శాసనసభ్యునిగా పనిచేసినా 36 ఏళ్ల వరకు ప్రజల గుండెల్లో ఉన్నారని ఎప్పటికీ ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలూరు నూకాంభికా అమ్మవారి ఆలయానికి కొత్త కళ

### ఆలయ అభివృద్ధికి పలు శంకుస్థాపనలు చేసిన సత్యానందరావు







**ఆలమూరు డిశంబర్ 27 సూర్య న్యూస్ :**

మండలం చింతలూరు గ్రామంలో వేంచేసి ఉన్న నూకాంభికా అమ్మవారి ఆలయానికి కొత్త కళ వచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రారంభోత్సవ,శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యానందరావుకుఆలయఅధికారులు,గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సి జి ఎఫ్ మరియు మ్యాచింగ్ గ్రాంట్ కోటి అరవై లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాకార మండపం మరియు ముఖ మండపాలను సత్యానందరావు ప్రారంభించారు.అలాగే దాతల సహకారంతో నిర్మించనున్న ఆలయ తూర్పు తూర్పు రాజగోపురం,ఆలయ పడమర రాజగోపురం, శ్రీ పోతురాజు గుడి, రేకు షెడ్డు లకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా విజయంతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల పాలనలో అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. శోభాయమానంగా వెలుగుతున్న నూకాంభికా అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పూర్తి స్థాయిలో అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు,సేవలు అందించేందుకు కృషి చేస్తానని సత్యానందరావు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి
# రెవిన్యూ సదస్సు

**తహసిల్దార్ బి.రామచంద్రుడు**

**తొండూరు డిసెంబర్26 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ నదస్సుల ద్వారా భూ వివాద సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని



తహసిల్దార్ బి రామచంద్రుడు అన్నారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో గురువారం పంచాయతీ ఆఫీస్ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వివాదాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులల్లోనూ సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అధికారులు సిబ్బంది అంకితభావాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా రెవిన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో రీసర్వే డ్యూటీ ఇ రాజేశ్వరి ఆర్ఐ ఏసోబు వీఆర్ఓ నరహరి రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల పెంపు నిరసన కార్యక్రమం
# జయప్రదం చేయండి

**ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు**

**నెల్లూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం



విద్యుత్ బిల్లులను భారీగా పెంచి ప్రజల పై భారం మోపిన సందర్భంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. సామాన్య ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోవిద్యుత్ బిల్లులు పెంపునకు నిరసనగా వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గం ఆధ్వర్యంలో డిసెంబర్ 27, 2024 ఉదయం గం. పది గంటలకు నెల్లూరు నగరంలో రామలింగాపురం సర్కిల్ ఫ్లై ఓవర్ వద్ద మహేశ్వరీ పరమేశ్వరి కళ్యాణమండపం నుంచి సమీపంలోని మిలీనియం సబ్ స్టేషన్ వరకు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నిరసన తెలుపుతూ తరలి వెళ్ళి విద్యుత్ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందనీ తెలిపారు. కావున వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## గ్రామ సచివాలయాలలో...
# ఎస్సీ క్యాస్ట్ సర్వే ప్రదర్శితమైన జాబితా





**సి.బెళగల్ డిసెంబర్ 26 సూర్య న్యూస్** మండలంలోని మండల రెవెన్యూ అధికారి టి.శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జీవో నెంబర్ 91 ప్రకారం ప్రతి గ్రామ సచివాలయాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు , పంచాయతీ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు కలిసి ఎస్సీ కాస్ట్ సర్వే జాబితాను ప్రదర్శించారు.ప్రదర్శించిన జాబితాలో ఏవైనా సవరణలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని మండల రెవెన్యూ అధికారి మండల ప్రజలకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సవరణలకు ఈనెల 26-12 -2024 నుండి 31-12- 2024 వరకు ఉంటుందని, ఆన్లైన్ అభ్యంతరాల స్వీకరణ మరియు వెరిఫికేషన్ 26-12-2024 నుండి 06-01-2025 వరకు ఉంటుందని.అభ్యంతరాల అనంతరం ఎస్సీ కాస్ట్ సర్వే తుది జాబితాను 10-01-2025 తారీఖున ప్రదర్శిస్తామని మండల ప్రజలకు తెలిపారు.

# జ్ఞాన సముపార్జనతో జీవన్ముక్తి

**ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్**

**కర్నూలు డిసెంబర్ 26సూర్య న్యూస్** జ్ఞాన సముపార్జనతో జీవన్ముక్తి లభిస్తుందని, అదే నిజమైన ఆనందమని ధర్మ ప్రచారకులు రాధా మనోహర్ దాస్ స్వామి భక్తులకు



ఉపదేశించారు. ధనుర్మాసం సందర్భంగా కర్నూలు నగర శివారులోని గోదాగోకులం నందు జరుగుతున్న ధార్మిక కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. గోదా అంటే సకల సంపదలను ప్రసాదించే తల్లి అని, నియమనిష్టలతో భగవంతుడిని సేవించుకుంటే సకల సంపదలు మన వశమవుతాయని గోదాదేవి తన భక్తి మార్గం ద్వారా మనకు నిదర్శనంగా నిలిచిందన్నారు. ద్రవిడ వేదంగా విరాజిల్లుతున్న తిరుప్పావై పాశురాలు పారాయణం అనంత పుణ్యఫలమని, మధుర భక్తికి నిదర్శనమని అన్నారు. అఖండ విష్ణు సహస్రనామ పారాయణ సప్తాహంలో భాగంగా ఐదవ రోజు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, చైర్మన్ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు మహేశ్వర రెడ్డి, తల్లం సురేశ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, టి.శ్రీనాథ్, చిత్రాల వీరయ్య, వేముల జనార్దన్, భీమిశెట్టి ప్రకాశ్, లింగం కృష్ణయ్య, బాల సుధాకర్, వేదపండితులు రమేశ్ బట్టర్, కిరణ్ బట్టర్, మహిళా మండలి సభ్యులు ధర్మరాజు శైలజమ్మ, పాలాది విజయ, చంద్రకళ, తలుపుల సరితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం

**హిందూపురం డిసెంబర్ 26సూర్య న్యూస్** మండల పరిధిలోని కిరికెర గ్రామం ( వినాయక నగర్) లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలోగురువారం అయ్యప్ప స్వామి49వమండల పూజ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశేష జనసందోహం నడుమ వేదమంత్రాలతో శ్రీ అయ్యప్పస్వామి మూల విరాట్వారికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, గణపతి హోమం, సుబ్రహ్మణ్య స్వామి హోమం, బలిహరణ, అత్తల పూజ నిర్వహించారు, మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తాదులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారి భజన సంకీర్తనలతోకలశాలతోఆలయ ప్రదర్శన గావించారు, సాయంత్రం అయ్యప్ప స్వామి భక్తాదులు భజన సంకీర్తనలతో స్వామివారిని గ్రామోత్సవ



కార్యక్రమం నిర్వహించారు,శ్రీ అయ్యప్ప స్వామి మూల విరాట్ వారికి వివిధ రకాల పూలతో పాటు బంగారు ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు,భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్న సంతర్పణం గావించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సడి యాప్పన్, ప్రధాన అర్చకులు కుమార స్వామి, గురు స్వామి జిటి శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ వైన్ భాగ్యమ్మ, కమిటీ సభ్యులు మదన గోపాల్ రెడ్డి, వై ఎన్ మూర్తి,భాగ్యలక్ష్మి ఫైనాన్సుత్యనారాయణ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి,బేవీన హళ్లి ఆనంద్ కుమార్ ,ఎస్ ప్రకాష్, ఎస్ ఆర్ మహేష్ కుమార్ .జెసిబి సూర్యనారాయణ,మంజునాథ్, మల్లికార్జున తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ సీనియర్ నేత పంది సోమరాజు మృతి
# పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యేమద్దిపాటి

**గోపాలపురం డిసెంబర్ 26 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పంది సోమరాజు గుండె పోటుతో మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే మద్దిపాటి





వెంకటరాజు అన్నారు. గురువారం మండలంలోని దొండపూడి గ్రామ శివారు సాగిపాడు లో పంది సోమరాజు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తన దైన శైలిలో పార్టీకి సేవలు అందించారని అన్నారు. ఎమ్మెల్యే సీనియర్ నాయకుడు సోమరాజు పాడి మోసారు. ఆ కుటుంబానికి భగవంతుడు ప్రశాంతత, శాంతి కల్పించాలని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం గోపాలపురంలో పాస్టర్ ఏలేటి భూషణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా ఇంటిలో ఉన్న వస్తువు లన్ని, బట్టలు కాలిపోయి నిరాశ్రులయ్యారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రోత్సాహాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిపాటి గంగరాజు, ఎమ్మెల్యే వెంకటరాజులు పాస్టర్ కుటుంబానికి రూ.30 వేలు ఆర్థిక సహాయం, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొర్లపాటి. రాము, జేష్ట శ్రీధర్, కాట్రగడ్డ సురేష్, జేష్ట శ్రీనివాసరావు,భూ రెడ్డి వాసు, పాస్టర్. తి గిరిపల్లి గాబ్రియల్, కొడవటి చిన్న వెంకటేశులు, తానేటి వీరరాఘవులు, రాపాక ఫణి కిషోర్, పాస్టర్.చెప్పుల సోమరాజు, జనసేన పార్టీ వీర మహిళ వీరమల్ల శాంత, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమలరేగడలో..
# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**వరిపంట తెగులు పై రైతులకు అవగాహన కల్పించిన జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి**

**దుత్తలూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్**

మండలంలోని సోమల రేగడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి హాజరయ్యారు.



అనంతరం వరి పంటను పరిశీలించి వరి పంటలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం వరి పంటలో పాము పొడ తెగులును గుర్తించి షీట్ బ్లైట్ నివారణకు గాను హెక్సా కొనజోల్ రెండు మిల్లీ లీటర్లు లేదా ప్రో పి కొనజోల్ మిల్లీ లీటర్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా ట్రై సైక్లో జోన్ 120 గ్రామ్ ఒక ఎకరానికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ ఏ డి ఏ నర్సోజి శేషగిరి ఉదయగిరి ఏడిఏ పి. చెన్నారెడ్డి స్థానిక వ్యవసాయ అధికారి మరియు ఏఈఓస్, వి ఏ ఏ, మరియు రైతులు పాల్గొన్నారు.

## పొగమంచు ప్రమాదాల పట్ల...
# అప్రమత్తత వహించండి

**జిల్లా రవాణాదికారి లీలా ప్రసాద్**


**పాడేరు డిసెంబర్ 26సూర్య న్యూస్:** ప్రస్తుత శీతాకాలంలో చలితోపాటు విపరీతమైన పొగమంచు వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, పొగమంచు ప్రమాదాల పట్ల



అప్రమత్తంగా ఉండాలని జిల్లా రవాణా శాఖాధికారి లీలా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని నివా రించడానికి పొగమంచులో ప్రయణాన్ని వాయిద వేసుకోవాలని సూచించారు. ఒకవేళ తప్పనిసరిగ ప్రయనించ వలసి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయానికులను విజ్ఞప్తి చేసారు. ముఖ్యంగా మార్గంలో ఎడమవైపు మాత్రమే ప్రయాణిచలని, మంచువలన మార్గం కనిపించకపోతే, మార్గం కనిపించేవరకు వేచి వుండాలని సూచించారు. వాహన వేగాన్ని తగ్గించి నడపాలని, హజార్డ్స్ లైట్స్ ఆన్ చేసి ఉంచాలని, హెడ్ లైట్స్ లో (తక్కువ) బీం లోనే వెలిగించాలని, మలుపు తిరగడానికి 10 సెకండ్ల ముందే ఇండికేటర్ వేయాలిని, విండ్షీల్డ్, రియర్ మిర్రర్ ను క్లీన్ గా ఉంచాలని, ప్రయాణానికి సరిపడు సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. అదేవిధంగా సడన్ బ్రేక్ వేయరాదని, రోడ్ మార్జిన్ గమనిస్తూ వాహనము నడుపాలని, ఘాట్ రోడ్ లొ 40 కెఎంపిహెచ్ మించి వాహనము నడుపరాదనీ, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగ ధరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాంగ్ పార్కింగ్ చేయరాదని, తప్పనిసరి పరిస్థితిలొ ఇండికేటర్ వేసివుంచాలని, మత్తు పదార్థాలు సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనము నడుపరాదని కోరారు.

## శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ
# నూతన కమిటీ అధ్యక్షులుగా శిరసాని సుబ్బారెడ్డి

**నంద్యాల డిసెంబర్ 26 సూర్య న్యూస్** పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ జీర్ణోదారణ కమిటీ మరియు







దేవాదాయ శాఖ ఆదేశాను సారం గురువారం ఆలయ నూతన కమిటీ అధ్యక్షులుగా శిరసాని సుబ్బారెడ్డి మాజీ సైనికులు నియమితులయ్యారు. ట్రెజ రర్ గా ఆలయ ప్రధాన అర్చకులు అయిన నాగపుల్లయ్య నియమితులయ్యా రు. అనంతరం ఆలయ నూతన కమిటీ అధ్యక్షు లుగా దేవస్థానం సన్నిధిలో గల కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేదా ఆశీర్వాదాలతో అధ్యక్షులుగా శిరసాని సుబ్బారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆలయ కమిటీ మెంబర్లు గా బాణా రాజేశ్వరమ్మ, నేతుల సుబ్బారెడ్డి, ఆవుల పెద్ద సుబ్బరాయుడు, గుట్టపాటి రామసుబ్బయ్య, తలారి పుల్లయ్య, చాకలి మద్దిలేటి, సూరబోయిన దిబ్బ నరసింహులు వీరిని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఆదేశాల మేరకు ఈవో రామక్రిష్ణ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శిరసాని సుబ్బారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవికి నామినేట్ చేయడం పట్ల ఆలయ కమిటీ వారికి మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ అభివృద్ధితో పాటు పదవికి వన్నె తెచ్చే విధంగా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఇందుకు ఆలయ కమిటి సభ్యులు అందరి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, నారాయణ, గ్రామ నాయకులు తదితరులు నూతనంగా నియామకమైన ఆలయ కమిటి అధ్యక్షులు, సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే


**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా,ఆలూరు నియోజక వర్గం, మండల కేంద్రమైన



చిప్పగిరిలో వైసిపి మాజీ కొ-కన్వీనర్ లోక్నాథ్ సోదరుడు వైసీపీ యువ నాయకుడు రాము వివాహ వేడుకల్లో ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, వైసీపీ మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని వైసిపి యువత నాయకుడు చిప్పగిరి రోషప్ప గారి రాము అని కొనియాడారు. ఆలూరు అసెంబ్లీ ఎన్నికల్లో విరుపాక్షి వీరాభిమానిగా యువతను ఏకతాటిపై తీసుకువచ్చి



విజయానికి కృషి చేశాడు అన్నారు. రాము వివాహ వేడుకల్లో రాజకీయ సందడి తో వేడిఎక్కింది. వైసిపి చిప్పగిరి మండలం మాజీ కో కన్వీనర్ లోకనాథ్ స్వయాన సోదరుడు కావడంతో మండలంలో ప్రతి వైసిపి నాయకుడు,కార్యకర్త హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా ఎమ్మెల్యే విరుపాక్షిని, మండల కన్వీనర్ మారయ్యను స్వాగతం పలికి శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ బిల్లోన ఓబులేసు, మాజీ ఎంపీటీసీ



మల్లికార్జున, సీనియర్ నాయకులు కుందనగుర్తి నాగప్ప, దేగులపాడు లాల్ స్వామి, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు మొలగవల్లి రామాంజనేయులు, బుసినే శ్రీరాములు, తిమ్మాపురం హేమంత్, నేమకల్లు గ్రామ సర్పంచ్ ప్రేమ్ కుమార్, వైసీపీ మండల కో- కన్వీనర్ సత్తి రెడ్డి, వైసీపీ నాయకులు నగరదొన నాగేంద్ర, పాత్రికేయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఉద్యాన పంటల సాగు పెంచేందుకు

# చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబరు 26 సూర్య న్యూస్** జిల్లాలో మల్లె, జామ, బత్తాయి, మునగ లాంటి ఉద్యాన పంటల సాగు మరింత పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం – హార్టికల్చర్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద చేపట్టిన మల్లె, జామ తోటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ నగరానికి దగ్గర్లో ఉన్న గ్రామాల్లో రైతులతో కనీసం వంద ఎకరాలలో మల్లె సాగు చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..అదే విధంగా బత్తాయి, మామిడి, జామ లాంటి పండ్ల తోటలు పెంపకం చేపట్టేలా రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గూడూరు మండలం కె.నాగలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం హార్టికల్చర్ ప్లాంటేషన్ కింద చేపట్టిన మల్లె, జామ తోటల రైతులు పండిస్తున్న శ్రీనివాసులు, సుంకన్న అనే రైతులతో మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో మల్లె తోటను సాగు చేస్తున్నారు ? మల్లె మొక్కలను ఎక్కడి నుంచి తెచ్చుకున్నారు ? రోజు ఎన్ని కేజీల వరకు మల్లెపూల దిగుబడి వస్తుంది ? కిలో ఎంత ధరకు అమ్ముతున్నారు ? సంవత్సరం ఆదాయం ఎంత వరకు వస్తుంది ? పెట్టుబడి ఎంత మేరకు ఖర్చు అవుతుంది అని కలెక్టర్ రైతు శ్రీనివాసులు ను అడిగి తెలుసుకున్నారు.. ఎకరా భూమిలో మల్లె వేశామని, 1600 మొక్కలు రామేశ్వరం నుండి తెప్పించుకున్నామని, రోజు 70 నుంచి 80 కేజీల వరకు మల్లె పంట వస్తుందని, కేజి రూ.150/- వరకు విక్రయిస్తున్నామని, స్థానిక మార్కెట్ లో విక్రయించడంతో పాటు హైదరాబాద్, బెంగళూరుకు కూడా తరలించడం జరుగుతుందని, 0మల్లె పంట ద్వారా సంవత్సరానికి ఖర్చులు పోగా సుమారుగా 2 లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు శ్రీనివాసులు కలెక్టర్ కు వివరించారు. జామ పంటను పండిస్తున్న సుంకన్న అనే రైతు మాట్లాడుతూ, జామ తోటలో ఎకరాకు సుమారుగా 300 బాక్సులు వరకు పంట దిగుబడి వస్తుందని, బాక్స్ లో 15 కేజీ ల వరకు జామ ఉంటుందని, కాలానుగుణంగా ప్రతి బాక్స్ ను 150 నుండి 300 రూపాయల వరకు విక్రయించడం జరుగుతుందని, వీటి ద్వారా సంవత్సరానికి 60 నుండి 70 వేల వరకు ఆదాయం వస్తుందని కలెక్టర్ కి వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట డ్వామా పిడి వెంకటరమణయ్య, డిపిఓ భాస్కర్, గూడూరు తహశీల్దార్ రామాంజనేయులు,ఎంపిడిఓ శివనాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






### ఎపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుర్గారావుకి

# తలారి పరామర్శ


**తాళ్లపూడి డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** ఎపిటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తల్లి దున్నా వీరమ్మ (102) శుక్రవారం రాత్రి మరణించారు మాజీ శాసన సభ్యులు తలారి వెంకట రావు గురువారం దుర్గారావును పైడిమెట్టలో వారి గృహంలో పరామర్శించి దుర్గారావు తల్లికి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా తలారి మాట్లాడుతూ దుర్గారావు తల్లి దీర్ఘాయుష్షుతో జీవించడం గొప్ప విషయం అన్నారు ఈరోజుల్లో 102 సంవత్సరాలు పూర్తి ఆరోగ్యంతో జీవించడం చాలా అరుదు అని, మరణించిన తల్లి విషయంలో దుర్గారావు చేసిన సేవలు కొనియాడదగినవని దుర్గారావు ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు ఆయన తల్లి ఉపాధ్యాయ ఉద్యమానికి నాయకుణ్ణి అందించిన ఘనురాలు అని అన్నారు కుటుంబానికి ఆదరణ మాటలు అందించారు తన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎం ఎల్ ఏ తలారికి దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు



### వంగవీటి మోహనరంగా

# వర్ధంతి వేడుకలు

**దేవరపల్లి డిసెంబర్ 26 సూర్య న్యూస్** దేవరపల్లి లో గల యాదవోలు రోడ్ లోని మూడు బొమ్మలు సెంటర్లో స్వర్గ వంగవీటి మోహన్ రంగా వర్ధంతి వేడుకలు సందర్భంగా మండల అధ్యక్షులు కె.వి.కె దుర్గారావు పూలమాలలు వేసి నివాళ్ళు రప్పించారు ఈ సందర్భంగా వంగవీటి మోహన్రంగా యొక్క ధైర్యము వ్యక్తిత్వము అతను యొక్క గుణగణాలు అతని యొక్క పోరాట పట్టుమను గూర్చి వివరించారు ఈ సందర్భంగా మరొకసారి గుర్తు చేసుకుని ఆయనచేసినటువంటి పలు పోరాటాలు పేదవారికి ఆయన చేసిన సహాయ సహకారాలు మరియు రాజకీయాల్లో అతను యొక్క ధైర్యము గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో మండలంలో గల నాయకులు కాపు సంఘం నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు దుగ్గిన గంగాధర్, పచ్చ గోపాల్ కా మిశెట్టి, దుర్గారావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



### కోడుమూరు - ఎమ్మిగనూరు రోడ్డు మరమ్మతు పనులను....

# త్వరితగతిన పూర్తిచేయాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు డిసెంబర్ 26 సూర్య న్యూస్** కోడుమూరు – ఎమ్మిగనూరు రోడ్డు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.గురువారం కె.నాగలాపురం నుండి కోడుమూరు మండలం వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించిన పనుల పురోగతి గురించి ఆర్ అండ్ బి ఎస్ఈ ని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ఆదోని డివిజన్ లో రోడ్ల నిర్మాణపు పనులను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, పంచాయతీ రాజ్ ఈఈ మద్దన్న, డిపిఓ భాస్కర్, గూడూరు ఎంపిడిఓ శివ నాగప్రసాద్, తహసీల్దార్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# మామిడి తోటలకు సస్యరక్షణ చర్యలు


**నంద్యాల డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడి తోటలకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లాలో మామిడి సుమారు 15000 ఎకరాలలో సాగులో వున్నందున మామిడి తోటలు పూమొగ్గ దశ, పచ్చిపూత దశ మరియు పూత దశలో వున్న దృష్ట్యా ప్రస్తుత వాతావరణ పరిస్థితులకను గుణంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడినటువంటి అల్పపీడనం వలన గత 2-3 రోజులుగా రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురవటం జరిగిందని, అదే విధంగా అల్పపీడన ప్రభావం వలన గత 2-3 రోజులుగా అత్యల్ప ఉష్ణోగ్రతలు 22.4సి %శీ% 25.1సి నమోదు కావడందం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల (మబ్బులు లేదా ముసురుతో కప్పబడిన వాతావరణం) వల్ల రసం పీల్చే పురుగుల ఉధృతి మరియు తెగుళ్ళ ఉధృతి అధికమయ్యే అవకాశం వుందన్నారు. రైతులందరూ ఉద్యాన శాఖ అధికారుల సూచనలను పాటించి చీడ పీడలను నివారించుకోవాలని కోరారు. మామిడి తోటలు పూమొగ్గ దశలో ఉన్నట్లయితే తేనె మంచు పురుగులు, పక్షికన్ను తెగులు, బూడిద తెగులు నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ మరియు క్లోరోథలోనిల్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. మామిడి తోట పచ్చిపూత దశలో వున్నట్లయితే తేనె మంచు పురుగు, పక్షికన్ను తెగులు మరియు బూడిద తెగులు నివారణకు థయామిథాక్సమ్ 0.3 గ్రా. లేదా బుప్రోఫెజిన్ 1.5 మి.లీ మరియు హెక్సాకోనజూల్ 2 మి.లీ లేదా కార్బండజిమ్స్, మాంకోజెబ్ కలిపి 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం మామిడి తోటలకు నీరు అందించడం నిలిపి వేయాలని, తోటలను కలుపు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# కొండగూడెంలో రెవెన్యూ సదస్సులు

**దేవరపల్లి డిసెంబర్ 26సూర్య న్యూస్** కొండగూడెంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కే రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులు ప్రజల సాధ్వినియోగం చేసుకోవాలన్నారుకూటమి ప్రభుత్వం కట్టుబడి శ్ర మిస్తుందన్నారు దళిత వాడలను తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు దరఖాస్తులు నాలుగు మి సేవ దరఖాస్తుల నాలుగు వచ్చినట్లు ఆమె తెలిపారు.

## ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం

**జగ్గయ్యపేట డిసెంబర్26 సూర్యన్యూస్ :** పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ సిపిఐ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగ వీరుల ఫలితమే ఎర్రజెండా అని అన్నారు. ప్రముఖ న్యాయవాది మరియు పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కమ్యూనిస్టుల యొక్క ప్రాధాన్యత సమాజం లో ఎంతో ఉందని అన్నారు. 15 సంవత్సరాలు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉందని ప్రజల తరఫున నిలబడి ప్రజా సమస్యలపై నిరంతరం నిర్విరామంగా పోరాడే పార్టీ కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని చెప్పారు.పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావడం అత్యంత సంతోష దాయకమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భోగ్యం నాగులు, నీలకంఠం శివ ప్రసాద్, మాశెట్టి రమేష్ బాబు,షేక్ జానీ, భాను తదితరులు పాల్గొన్నారు.



### దిశా సమీక్షా సమావేశంలో పాల్గొన్నా పాడేరు

# శాసన సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు

**పాడేరు డిసెంబర్ 26సూర్య న్యూస్:** అల్లూరి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస. విశ్వేశ్వర రాజు హాజరయ్యారు, ఈ సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ... గిరిజన ప్రాంతంలో నెలకొన్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళారు ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్క ఇళ్లులు మంజూరు చెయ్యాలి అలాగే ప్రతి గ్రామంలో జలజీవన్ పథకం కింద ఇంటింటా కోలాయిలు వేయాలి, మారుమూల గ్రామాల్లో అనారోగ్యాలకు గురై అత్యవసర వైద్య సేవలు అందక చాలా ప్రాణాలు కోల్పోతున్నారు అందుకు రోడ్లు వేస్తే వైద్య సేవలు అందించడానికిఅన్నివిధాలుగా సదుపాయాలుకలుగుతుందని అన్నారు,ఈ సమావేశంలో పార్లిమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజ రాణి, అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం, పాడేరు పీవో అభిషేక్, రంపచోడవరం పీవో కట్ట సింహ చలం, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




### మళ్లీ పగిలిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

# కార్యాలయం అద్దాలు..!

**పులివెందుల డిసెంబర్ 26 సూర్య న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగు రోజుల పర్యటనలో భాగంగా గురువారం పులివెందుల లోని తన క్యాంపు కార్యాలయం వద్ద ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వినుతుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి అధిక సంఖ్యలో ప్రజలు వచ్చారు, డోర్ల అద్దాల వద్ద తోపులాట జరగడంతో కార్యాలయం అద్దాలు పగిలాయి, ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు క్యూలో ఉన్న జనం ఒక్కసారిగా, జగన్మోహన్ రెడ్డిని కలవాలన్న ఉద్దేశంతో ముందుకు వెళ్ళగా , ఈ తోపులాటలో, అద్దాలు పగిలినట్టు సమాచారం, గతంలోనూ కార్యాలయం వద్ద అద్దాలు పగిలిన విషయం తెలిసిందే.



# చికెన్ వ్యర్థాలు పట్టుకున్న ఎస్ఐ


**కొడవలూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పద్మనాభ సత్రం గ్రామంలో చాపల గుంటలలో రెండు చికెన్ వ్యర్థ లారీలను పట్టుకున్న ఎస్ఐ కోటిరెడ్డి. కేసు నమోదు చేశారు.ఎస్సై కోటిరెడ్డి మాట్లాడుతూ చికెన్ వ్యర్థాలు తీసుకొని రావద్దని వస్తే లారీలను సీజ్ చేస్తామని అన్నారు.అందరూ గమనించగలరని అన్నారు.ఒకవేళ తెస్తే కఠిన చర్యలు తప్పమని అన్నారు.



# ఘనంగా దివంగత వంగవీటి మోహనరంగా 36వ వర్ధంతి

## పూల రమేష్ దివ్యాంగులకు బ్యాగుల వితరణ


**పులివెందుల డిసెంబర్ 26 సూర్య న్యూస్:** విలక్షణ ప్రజానాయకుడు వంగవీటి రంగా రాష్ట్ర కాపు సంఘం నాయకులు ముళ్లపూడి నాగేశ్వరరావు,సాహసమే ఊపిరిగా, ఆత్మవిశ్వాసమే ఆలంబనగా, తానునమ్మిన సిద్ధాంతాల కోసం చివరిక్షణం వరకు పోరాడిన, బడుగు,బలహీన, కార్మిక వర్గాల ఆశాజ్యోతిగా కులమతాలకు అతీతంగా, పేదప్రజల సంక్షేమమే పరమార్థంగా భావించి, ప్రజాక%శీ%టకులతో పోరాడిన విలక్షణమైన ప్రజానాయకునిగా, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఉవ్వెత్తును లేచిన కెరటంలా, పలు సంచలనాలకు కేంద్ర బిందువుగా, బెజవాడ బెబ్బులి గా పేరుతెచ్చుకున్న దివంగత వంగవీటి మోహనరంగా ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే మనందరి తక్షణ కర్తవ్యమని, అత్యధిక ప్రజాదరణతో 1985లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్టీఆర్ ప్రభంజనాన్ని తట్టుకొని ఎమ్మెల్యేగా విజయం సాధించిన వైయస్సార్ లాంటి అతికొద్దిమంది ప్రజానాయకులలో వంగవీటిరంగా ఒకరని, విజయవాడనగరంలో అప్పటికే గుండాల, రౌడీల, అసాంఘికశక్తుల వెన్నులో వణుకు పుట్టించిన ధీరోదాత్తుడు మోహనరంగా, ప్రజల హృదయాలలో చిరస్మరణీయమైన స్థానం సంపాదించారని రాష్ట్ర కాపుసంఘం నాయకులు విజయవాడ ముళ్లపూడి నాగేశ్వరరావు పేర్కొన్నారు.స్వర్గీయ వంగవీటిమోహనరంగా 36వ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో అమ్మ సేవా సమితి అధ్యక్షులు రమేష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంగా సంస్మరణ సభకు ముఖ్య అతిథిగాహాజరైన నాగేశ్వరరావు, జిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, పులివెందుల బలిజసంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్ తదితరులతో కలిసి శ్రీకృష్ణదేవ రాయలు, వంగవీటిరంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం రంగా పవిత్రఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. తదనంతరం అమ్మ సేవాసమితి అధ్యక్షులు పూలరమేష్ బాబు సమకూర్చిన లగేజ్ బ్యాగులను 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. 36, సంవత్సరాల తరువాత కూడా రంగా మీద చెరగని అభిమానంతో పులివెందులలో ఆయన సంస్మరణ సభను ఏర్పాటు చేసి, దివ్యా%శీ%గులకు చేయుతనందించిన పూలరమేష్ బాబు మిత్రబృందాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపునాయకులను పులివెందుల బలిజసంఘం ఆధ్వర్యంలో దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం దివ్యా%శీ%గులకు మాంసాహార పోషకాలతో కూడిన (బిర్యానీ) అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కడపజిల్లా బలిజ, కాపుసంక్షేమసంఘం కన్వీనర్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రమణ దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కడపజిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, ఉపాధ్యక్షులు వెంకటేష్ , పులివెందుల శ్రీకృష్ణదేవరాయ బలిజసంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్, కార్యదర్శి ఆంజనేయులు, సింహాద్రిపురం మండల బలిజసంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర, పులివెందుల విద్యాప్రదాత పాలెం దొరస్వామినాయుడు మనవడు పాలెం శివశంకర్ నాయుడు, సంఘుకార్య వర్గసభ్యులు సాగర్, ఏకాశి మహేష్, కృష్ణయ్య, పెద్దవీరయ్య, బ్యాటరీ ప్రసాద్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలోనే రైతుల
# సమస్యలకు పరిష్కారం

- మండల తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య

**హొళగుంద డిసెంబర్ 26 సూర్య న్యూస్:** రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలంటే కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని మండల తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక తహసిల్దారు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో తహసిల్దారు సతీష్ కుమార్ కు ఆయన శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడు తూ గత ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట జగన్మోహన్ రెడ్డి నిరుపేదల స్థలాలలో ఆక్రమించేందుకు ప్రణాళికలు వేశారని అయితే అలాంటి ప్రణాళికలలో రద్దు చేసేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అలాగే గతంలో గుట్టలు గుట్టలుగా రైతుల సమస్యలు రెవెన్యూలో ఉండేవని, అలాంటి సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించటంలో విఫలమైందని, అందుకే ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల పేరిట గ్రామీణ ప్రాంత రైతుల భూ సమస్యలకు పరిష్కారాన్ని చూపెడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కూటమి నాయకులు తోకా వెంకటేష్, మిక్కిలినేని అయ్యప్ప, తుంబలం గాదిలింగ, బాగోడి రాముడు, మంజునాథ్,హెచ్. బసప్ప,వలీ,మోయిన్ తదితరులు పాల్గొన్నారు.






# పేదలకు దుప్పట్ల పంపిణీ



**జగ్గయ్యపేట డిసెంబర్ 26 సూర్యన్యూస్ :** కృష్ణా స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సెంట్రల్ స్కూల్ వద్ద 170 మంది పేదలకు దుప్పట్లను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. స్విమ్మర్స్ దాతృత్వాన్ని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారులు మహేష్ , చెరుకూరి రమేష్,యన్నాకుల రమేష్, సెక్రటరీ చింతలచెర్వు హుస్సేన్ ,ట్రెజరర్ గునుగు భాస్క ర్, సత్యశ్రీనివాస్, యలదండి శ్రీనివాసరావు, మధు, నరసింహా రావు, హరి,స్టీల్ ప్లాంట్ రామచంద్ర నాయక్ ,తుపాకుల పిచ్చయ్య, రామకృష్ణ ,అల్లి శ్రీనివాసరావు, కాపా హరి తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపాక లో పెసా గ్రామసభ

**ఎటపాక డిసెంబర్ 26 సూర్య న్యూస్:** ఎటపాక మండలం నెల్లిపాక పెసాఎన్నికలలో పంచాయతీలో నెల్లిపాక రెవెన్యూ గ్రామాల్లో ఉపాధ్యక్షుడిగా కణితి ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా కొర్స రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఈ సంద ర్భంగా గెలుపొందిన వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకొనందకు ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నామని, మీకు చట్టపరంగా ఏ రకమైన సమస్యలు వచ్చిన మాకున్న ఈ అర్హతలతో మీ సమస్యలకు పరిస్కారం చూపించే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పెసా ఎలక్షన్ అధికారి సరియం. రాజులు, గంగరాజు, పంచాయతీ కార్యదర్శి అధ్యక్షుడిగా సర్పంచ్ కొర్స భద్రమ్మ , టీడీపీ మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ , టిడిపి గ్రామ అధ్యక్షుడు ఏలూరు వెంకన్న, మరియు ఆదివాసీ గ్రామ సభ్యులు పెసా గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగ భూ సమస్యలు పరిష్కరించిందికే
# రెవెన్యూ సదస్సులు

తాసిల్దార్ కె .రమాదేవి

**తుగ్గలి డిసెంబర్26సూర్య న్యూస్** రైతాంగానికి సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామస్థాయిలో



రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని సర్పంచ్ రవి అ అన్నారు.గురువారం తుగ్గలి గ్రామంలో రెవెన్యూ గ్రామ సదస్సు తహసిల్దార్ కే.రమాదేవి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ రవి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు సంబంధించిన భూములను కబ్జా చేసేందుకు అనేక చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం అలాంటి చట్టాలను రద్దు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం అధికారులు రైతులు తెలియజేసిన భూ సమస్యలన్నింటిని పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చి ప్రజలకు సేవ చేయాలని ఆయన తెలిపారు. తహసిల్దార్ కే.రమాదేవి మాట్లాడుతూ రైతాంగ భూ సమస్యలు తమ పరిధిలో ఉన్న అన్నిటిని పరిష్కరిస్తామన్నారు. తాము పరిష్కరించడం లేని సమస్యలను ఆర్డిఓ,కలెక్టర్,కోర్టు కు వెళ్లి రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. రైతులు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారము లేదా ఎండార్స్ ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, విఆర్వో నవీన్ పటేల్ రెడ్డి, సర్వేయర్ రాజేంద్రప్రసాద్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్య వెలుగు ఎఫెక్ట్

## ఆర్ఎంపి వైద్యో..నారాయణో హరి... వార్తకు కదిలిన వైద్యాధికారిణి రాధా

## ఆర్ ఎం పి వైద్యుడికి మొట్టికాయలతో మందలించిన వైద్య సిబ్బంది

**హొళగుంద డిసెంబర్ 26 సూర్య న్యూస్:** మండలంలో అమాయక ప్రజల ప్రాణాలతో



చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలపై అలాగే హెబ్బటం గ్రామంలోని ఓ ప్రైవేటు ఆర్ఎంపి వైద్యుడు శివకుమార్, తాను ఆర్ఎంపి వైద్యుడిని అన్న స్థాయిని మరిచి ఎంబిబిఎస్ ఎండి స్థాయిలో పైసలకు కక్కుర్తి పడి మరి గ్రామీణ ప్రాంత రోగులకు ఇష్టానుసారంగా సెలైన్ ఎక్కించటం, అలాగే అధిక మోతాదులో యాంటీబయోటిక్స్ మందులతో వైద్యం చేస్తున్నాడని ... విషయం తెలుసుకున్న సూర్య (వెలుగు) దినపత్రిక నిన్నటి దినం అనగా ఈనెల 26వ తేదీ గురువారం తన పత్రికాముఖంగా ఆర్.ఎం.పి వైద్యో... నారాయణో హరి... అన్న శీర్షిక ప్రచురితమైన వార్తకు ఎట్టకేలకు ఆ ఆర్.ఎం.పి వైద్యుడిపై వైద్యాధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలోనే గురువారం ఆర్ఎంపి వైద్యుడు ఏర్పాటు చేసుకున్న క్లినిక్ వద్ద వెంటనే ఆశావర్కర్ ను పంపి ఆ వైద్యుడిపై శాఖ పరమైన చర్యలు తీసుకున్నారు. ఇందులో



భాగంగానే ఆర్ఎంపి వైద్యుడు ఏర్పాటు చేసుకున్న క్లినిక్ ను ఆమె పరిశీలించారు. అందులో సూర్య (వెలుగు) దినపత్రికలో ప్రచురించిన విధంగా సెలైన్ బాటళ్ళు, మరియు అధిక మోతాదులోని యాంటీబయోటిక్స్ మందులు ఉండటం ఆమె గమనించారు. దీంతో ఆర్ఎంపి వైద్యుడు శివకుమార్ను ఆమె ఆర్ఎంపి వైద్యుడు అంటే కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని ఎలాంటి అధిక మోతాదు గల యాంటీబయోటిక్ మందులను గాని లేదా సెలైన్లను గాని రోగులకు ఎక్కించటం చట్టరీత్యా వ్యతిరేకమని ఆ ఆర్.ఎం.పి వైద్యుడిని గట్టిగా మందలించారు. అలాగే ఆయన దగ్గర వైద్యం చేసేందుకు అనుకూలమైన ఎలాంటి సర్టిఫికెట్లు కూడా లేవని, ఇకపై గ్రామీణ ప్రాంత రోగులకు ఎలాంటి వైద్యం చేయరాదని, అలా చేసినట్లు తెలిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. దీంతో ఆర్ఎంపి వైద్యుడు


ఆర్ఎంపి వైద్యో...నారాయణో హరి..!

అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపిలు..!... శివకుమార్ ఆర్ఎంపి...వైద్యం మాత్రం ఎంబిబిఎస్ ఎండి స్థాయిలో..!

పైసలకు కక్కుర్తి పడి రోగులకు సెలైన్ ఎక్కిస్తూ,అధిక మోతాదు యాంటీబయోటిక్స్ లతో వైద్యం...!

గ్రామీణ వైద్యం పేరుతో అందినకాడికి దోచుకుంటూ...!...కన్నెత్తి చూడని జిల్లా వైద్య అధికారులు...!

సూర్య

www.suryavelugu.in 26 Dec 2024 - Page 3

ఇకపై ఇలాంటి తప్పిదం జరగదని వైద్యాధికారిణి రాధకు సంజాయిషీ చెప్పుకున్నట్లు వైద్యాధికారిణి రాధా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వైద్య విస్తరణాధికారి ఈరన్న, సామాజిక ఆరోగ్య అధికారిని ముత్యాలమ్మ, సూపర్వైజర్ లు, ఆశా వర్కర్లు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యామ్ కుమార్
# జన్మదిన వేడుకలు

**తుగ్గలి డిసెంబర్26 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చెన్నంపల్లి ,గిరిగేట్ల,జొన్నగిరి గ్రామాలతో తో పాటు తుగ్గలి, మండల కేంద్రంలోని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి







నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి ఆధ్వర్యంలో కెఇ శ్యామ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మరియు మండల అభివృద్ధికి కృషి చేస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యామ్ కుమార్ జన్మదిన వేడుకలు తుగ్గలి నాగేంద్ర నివాసంలో కేక్ కటింగ్ ను నిర్వహించడం జరిగింది.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వృద్ధులకు పండ్లును పంచడం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాలివాహన వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రంగా,అల్లా బకాష్ హయ్యద్ బాషా,సర్పంచ్ రవి,మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం



**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ సిపిఐ పతా కాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగ వీరుల ఫలితమే ఎర్రజెండా అని అన్నారు. ప్రముఖ న్యాయవాది మరియు పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కమ్యూనిస్టు ల యొక్క ప్రాధాన్యత సమాజంలో ఎంతో ఉందని అన్నారు.15 సంవత్సరాలు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉందని... ప్రజల తరఫున నిలబడి ప్రజా సమస్యలపై నిరంతరం నిర్విరామంగా పోరాడే పార్టీ కేవలం భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని చెప్పారు. పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు కావడం అత్యంత సంతోషదాయకమని ఆయన అన్నారు .. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భోగ్యం నాగులు, నీలకంఠం శివ ప్రసాద్, మాశెట్టి రమేష్ బాబు,షేక్ జానీ, భాను తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరు చెప్పి మధ్యతరగ కుటుంబాలు
# రోడ్డున పడేసిన పంచాయతీ అధికారులు..!

**పామిడి డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** పట్టణంలో గత కొద్ది రోజులుగా పంచాయతీ అభివృద్ధి చేస్తామని రోడ్డు విస్తీర్ణ తీసి అందరికీ న్యాయం జరుగుతుందని పామిడి పట్టణ



సంతోషపడ్డారు కానీ పంచాయతీ అధికారులు మాత్రం మధ్యతరగతి కుటుంబాల రోడ్డు విస్తరణ కొంతమందివి కొన్ని సంవత్సరాలు నివాసముంటున్నటు వంటి రోడ్డు పక్కన ఉన్నారు మీరు తీసేయాలని సమయం అడిగినా కుండా ఏకంగా జెసిబి లతో రాత్రికి రాత్రే మా కుటుంబాలు రోడ్డున పడేటట్లు చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే రోడ్డు విస్తరణ జరగాలంటే రెండు వైపులా జరగాలి కానీ ఆ వైపులో కూడా డబ్బులు వారిని తీసేసి కేవలం మధ్యతరగతి కుటుంబాల వారికి టార్గెట్ చేసి వారి కుటుంబాలు వీధులు పడ్డాయి ఎందుకంటే ధనమున్నవారు ధనం ఇచ్చి సమకూర్చుకున్నారని బలమైన ఆరోపణలు ఉన్నాయి ఇది ఏమైనా రోడ్డు విస్తరణ మధ్యలో ఆపేసరికి అందరికీ అనుమానం వచ్చింది రోడ్డు విస్తీర్ల గత 20 రోజుల నుంచి రేపు మాకు కచ్చితంగా రోడ్డు వెడల్పు చేస్తామని మాయమాటలు చెబుతున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు అంతేకాదు ఒక ఒకవైపు కోటీశ్వరులు ఉన్నందున వారిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం బడుగు బలహీన వర్గాలు మధ్య తరగతి కుటుంబాల వారికి అన్యాయం చేశారు ఎందుకంటే స్థలంలో కోట్లు సంపాదించుకొని బిల్డింగులు కట్టుకున్న అలాంటి వారిని ఏమీ అనకుండా కేవలం వారికి సరిపోకుండా ఉన్నవారిని కూల్ చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అభివృద్ధి చేస్తామన్న వారి అవినీతికి పాల్పడ్డారని బలమైన ఆరోపణలు ఉన్నాయి కనీసం అయ్యో పాపం అని వారి కుటుంబాలు రోడ్డున పడిన వారిని ఇప్పటికైనా చోద్యం చూస్తూ వారు కడుపు కొడుతున్నారు చేస్తే అందరికీ న్యాయం చేయాలి లేకపోతే మమ్మల్ని ఎందుకు టార్గెట్ చేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పై అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ జరుపుకుంటే మా స్థలాలలో మీవే చిన్న గుడిసెలు వేసుకొని జీవిస్తాం మాకు అవకాశం కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

# సమ్మెతో నిలిచిన చదువులు

## పరిష్కరించాలంటూ విద్యార్థుల ఆందోళన

**చర్ల డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెతో కస్తూర్బా పాఠశాలలో విద్యా భోదన నిలిచిపోయింది. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు ఈ నెల 10 వ తేదీ నుండి సమ్మెకు దిగారు. ఈ సమ్మె 17 వ రోజుకు చేరుకుంది. కస్తూర్బా పాఠశాలలో విదులు నిర్వహించే ఉపాధ్యాయులు, సిబ్బంది సర్వ శిక్షా అభియాన్ క్రింద కు రావడంతో వీరంతా విదులను బహిష్కరించి గత 17 రోజులుగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం (పాల్వంచ) కలెక్టర్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో పాల్గొంటున్నారు. దీంతో గత 17 రోజుకుగా విద్యాభోదన నిలిచిపోయింది. కేవలం ఇద్దరు డ్యూటీ టీచర్స్ తో ఇన్నాల్లూ విద్యార్థులకు బోదించకుండా వారితో పాఠ్యాంశాలను చదివించారు. రోజులు గడుస్తున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారంపై దృష్టి సారించకపోవడంతో రేపటి నుండి డ్యూటీ టీచర్స్ సైతం సమ్మెకు దిగనున్నారు. ఫలితంగా పూర్తిస్థాయిలో విద్యాబోదన



నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రభుత్వం పదవ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షల తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున ఉపాధ్యాయుల సమ్మె తమ భవిష్యత్తు పై ప్రభావం చూపుతుందన్న ఆందోళన విద్యార్థులు, తల్లితండ్రులలో నెలకొంది. దీంతో గురువారం తరగతులను బహిష్కరించిన విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని ప్రదాన గేటువద్ద ప్రభుత్వ విదానాలకు నిరసనగా నినాదాలు చేసారు. ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడం ద్వారా సమ్మె ను విరమింప చేసి తమ తరగతులు సాఫీగా జరిగే విదంగా చూడాలని ప్రభుత్వానికి విద్యార్థులు విజ్ఞప్తి చేసారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పిల్లలమర్రిని నేటి యువత

# ఆదర్శంగా తీసుకోవాలి

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి దాదాపు 20 సంవత్సరాలుగా జగ్గయ్యపేట శాసనసభ్యులుగా పనిచేసిన దివంగత కామ్రేడ్.



పిల్లలమర్రి వెంకటేశ్వర్లును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జగ్గయ్యపేట నియోజక వర్గ కార్యదర్శిఅంబోజి శివాజీ, పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాస రావులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పిల్లలు మరి 25 వ వర్ధంతి సందర్భంగా స్థానిక డిపో సెంటర్ లో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం ప్రప్రధమ శాసనసభ్యులుగా పనిచేసి జగ్గయ్యపేట ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలోని కార్మికులు కర్షకులకు ఎన్నో సమస్యలను పరిష్కరించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని కొనియాడారు. జగ్గయ్యపేట ప్రాంతంలో నెలకొని ఉన్న ఎన్నో సమస్యలను ఆయన పరిష్కరించిన తీరును వివిధ పార్టీల నాయకులు,నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలనితెలిపారు.సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భోగ్యం నాగులు, నీలకంఠం శివప్రసాద్, మా శెట్టి రమేష్ బాబు, షేక్ జానీ, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు



**పామిడి డిసెంబర్ 26 సూర్య న్యూస్** పట్టణంలో పెన్నా నది ఒడ్డున ఉన్నటువంటి షిరిడి సాయిబాబా దేవాలయంలో 5 గంటల నుండి షిరిడి సాయిబాబా మూల విరాట్ కి పలు అభిషేకాలు అర్చనలు ఆలయ ప్రధాని అర్చకుడు చేతులు మీదుగా ఇక్కడే ఉన్నటువంటి అయ్యప్ప మాల ధరించిన వారు షిరిడి సాయిబాబా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోలార్ స్మార్ట్ మీటర్ల కార్యాలయాన్ని ప్రారంభించిన

# పోలిట్ బ్యూరో సభ్యులు తొండపు దశరధ జనార్ధన్

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్** వత్సవాయిమండలంలో మక్కపేట గ్రామం నందు దీప్తి ఎలక్ట్రికల్ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ స్మార్ట్ మీటర్ల



కార్యాలయాన్ని పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరధ జనార్దన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సోలార్ మీటర్ వల్ల కరెంట్ ఆదా చేసుకోవడమే కాకుండా అనవసరమైన భారం ప్రజలపై ఉండదన్నారు. ఈ సోలార్ స్మార్ట్ మీటర్ వల్ల ఎస్ సి, ఎస్ టి లకు 200 యూనిట్లు లోపు ఉచిత కరెంట్ ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం సామాన్యుడుపై అధిక భారం మోపిందన్నారు. కరెంట్ బిల్లు లు కూడా కట్టలేక పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు 200 లోపు ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి మీటర్ రీడింగు సమయం దాటిన తర్వాత రీడింగ్ తీసి ప్రజలపై అధిక భారం మోపిందన్నారు. మన ప్రభుత్వంలో ప్రజలపై అధిక ఉండకూడదని మన ప్రభుత్వం ఆదాని గ్రూపుతో మాట్లాడి సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా సోలార్ స్మార్ట్ మీటర్లు పెట్టి ఒకటో వ తారీఖు నుండి 30 వ తారీకు వరకు రీడింగ్ తీసుకుంటే 200 దాటితేనే ఎస్సీ ఎస్టీలకు బిల్లు కట్టే విధంగా ఆదాని గ్రూపుతో మన ప్రభుత్వం ఒప్పంద కుదిర్చుకున్నది అని అన్నారు. ముందు కమర్షియల్ వారికి సోలార్ స్మార్ట్ మీటర్లు అమర్చిన అనంతరం గృహాలకు ఈ సోలార్ స్మార్ట్ మీటర్లు బిగిస్తారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కరెంటును ఆదా చేయాలనే ఆయన అన్నారు. అనంతరం కరెంటు ఏడి జె. శ్రీనివాస్ మాట్లాడుతూ సబ్సిడీపై మూడు కిలోల వాట్స్ వరకు ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. లక్ష యాభై వేల నుండి రెండు లక్షలు వరకు ఖర్చు వస్తుందని అది ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. సబ్సిడీ కింద 70000 వేలు,బ్యాంకు ఋణం 130000 వేలు ప్రభుత్వమే ఇప్పిస్తుందన్నారు. నెలసరి వాయిదాలలో మనం బ్యాంకు కు చెల్లిచలన్నారు. మొబైల్ నెంబర్, బ్యాంక్ అకౌంట్, మీటర్ నెంబర్ మా కార్యాలయం వారికి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. సోలార్ కరెంట్ మనం వాడుకున్న అంతవరకు సెల్ లో రికార్డు అవుతుంది అని అన్నారు. రైతులకు చేలకు సోలార్ కరెంట్ కావాలనుకుంటే ఒక కిలోమీటర్ లోపు ఉన్న చేలకు ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున లీజు ప్రభుత్వంమే భరిస్తుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, మక్కపేట గ్రామ సర్పంచ్ మల్లెల శివప్రసాద్, కరెంటు ఏఈ పి రవికుమార్, ఆదాని గ్రూప్ జేఈ పూర్ణ, దీప్తి ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రొప్రైటర్ సందీప్,మాజీ ఎంపీటీసీ తాళ్ళూరి జీవమ్మ వెంకటరత్నం,అయినాల సాంబయ్య,దారావత్ రామారావు,తమ్మిశెట్టి శ్రీను,యంద్రాతి దావీదు,దేవిడ్,మదార్, గుడేటి వెంకటనారాయణ,కత్తి ప్రభాకర్,యంద్రాతి వీరబాబు,దోరెపల్లి వెంకటరత్నం,లంజపల్లి ప్రకాష్, కరెంట్ లైన్ మెన్ లు,హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ సైడ్ వ్యాపారులు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా

# వ్యాపారాలు చేయాలి

- ఆలూరు ఎస్ ఐ దిలీప్ కుమార్



**ఆలూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్:** ట్రాఫిక్ కు ,ప్రయాణికులకు ఇబ్బందు లు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కేంద్రం లోని ఆలూరు ఎస్ ఐ దిలీప్ కుమార్ వ్యాపారస్తులను హెచ్చరించారు. గురువారం స్థానిక పాత బస్టాండ్ చుట్టూ ఏర్పాటు చేసుకున్న పళ్ళు,కూరగాయల ,పూల వ్యాపారులను ఆయన హెచ్చరించారు. బస్టాండ్ లోకి బస్సు లు వచ్చేందుకు వీలులేకుండా అడ్డదిడ్డంగా వ్యాపారాలు పెట్టుకోవడం సరికాదన్నారు. ప్రయాణికులకు అసౌకర్యంగా బస్టాండ్ ముందు ఏర్పాటు చేసిన షాప్స్ తొలగించాలని సూచించారు. అదే ప్రాంతంలో వరుస క్రమంలో బస్సులకు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలన్నారు.

# అభివృద్ధిలో "రాజీ"పడే ప్రసక్తే లేదు - ఎమ్మెల్యే పులివర్తి నాని

**ప్రణాళికలు త్వరగా ఇస్తే...ఏనుగుల బాధిత రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లిస్తానంటూ హామీ**

**గంజాయి, మాధకద్రవ్యాల పై దృష్టి సారించాలంటూ ఆదేశం**

**సమస్యలపై ఏకరువు పెట్టిన సభ్యులు...అభివృద్ధిలో భాగస్వామ్యులవుదాం -ఎంపీపీ యుగంధర్ రెడ్డి**

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 26 సూర్య న్యూస్:**

ప్రాంతీయ బేధం లేకుండా, పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడంలో రాజీ పడే ప్రసక్తే లేదని చంద్రగిరి నియోజకవర్గ







ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గురువారం ఎంపీడీఓ గిడ్డయ్య ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు స్త్రీ శక్తి భవనం నందు మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు ఆయ నకు శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందించి సత్కరిం చారు. ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మీ ఆధారాభిమానాలు మరువ లేనంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు మండల అభివృద్ధికి 165 కోట్లతోను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 3 కోట్ల 11 లక్షల పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమ అభివృద్ధికి అహర్నిశలుగా కృషి చేస్తానంటూ ఆయన పేర్కొన్నారు. జడ్పిటిసి స్వరూప రెడ్డి, సర్పంచులు సాకిరి భూపాల్, విజయ్ కుమార్, మనోహర్ నాగ చెంగమనాయుడు లు వారు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీలల్లోఉన్న రోడ్డు నిర్మాణ పనులు, డ్రైనేజీ కాలువ నిర్మాణాలు, కరెంట్ స్తంభాలు ,తాగునీటి ట్యాంక్ నిర్మాణాలు వంటి ప్రజా సమస్యలపై ప్రస్తావించారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రణాళికలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాజీ వైస్ ఎంపీపీ సునీత దామోదరం మాట్లాడుతూ 2023- 24 సంబంధించి భాకారాపేట పంచాయితీ వేలం పాటల ద్వారా వచ్చిన మొత్తం డబ్బులు , జమా ఖర్చులు చేసిన ఖాతా నెంబర్ లను తెలియజేయాలని ఆమె డిమాండ్ చేయడంతో అందుకు సంబంధించిన పూర్తి వివరాల ప్రతులను ఎంపీడీఓ గిడ్డయ్య అందజేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశించారు. వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తలకోన నీటిని కాలువల ద్వారా చిన్నగొట్టిగల్లు చెరువుకు అనుసంధానం చేస్తే అన్నదాతలను ఆదుకున్న దేవుడుగా ఉంటారని ఎమ్మెల్యే పులివర్తి నానిని కోరారు. ఏనుగుల దాడులలో నష్టపోయిన రైతు పంటలకు ప్రణాళికలను సిద్ధం చేసి పంపిస్తే ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించే విధంగా కృషి చేస్తానన్నారు. ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అధికారులు ప్రణాళికలు అందించకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు.రైతులకు నష్టపరిహారాన్ని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించినని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారి ధనలక్ష్మి ఉద్యాన శాఖ అధికారి శివకుమారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని,వైద్య శాఖ సూపర్వైజర్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ అధికారి వరమును మాట్లాడుతూ ఎన్టీఆర్ హౌసింగ్ కు అర్హులైన వారు అప్లై చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి పేదవానికి ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా ఇల్లును మంజూరు చేసి ఇస్తానని ఈ విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన హామీ ఇచ్చారు. తాసిల్దార్ జనార్దన్ రాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సదస్సుల ద్వారా వచ్చిన 454 అర్జీలను త్వరితగతిన పరిష్కరి స్తానని అన్నారు. ఏపీవో భార్గవి మాట్లాడుతూ ప్రజలు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబ్బంది కొరతను తీర్చాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. ఎంపీపీ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు మండల ప్రజల అభివృద్ధికి భాగస్వామ్యులు అవుదామని అందుకు తాము సంపూర్ణ మద్దతునిస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జనార్దన్ రాజుఎంపీపీ యుగంధర్ రెడ్డి జెడ్పిటిసి స్వరూప ఈవోపీఆర్డి సోమశేఖర్ రెడ్డి వైస్ ఎంపీపీ సునీత దాము వైస్ ఎంపీపీ 2 దామోదర్ రెడ్డి ఏవో ధనలక్ష్మి ఆర్టికల్స్ అధికారి విజయ్ కుమారి ఏపిఎం స్వర్ణలత ఎస్సీ హాస్టల్ వార్డెన్ వెంకటేష్ సర్పంచులు నాగచంగమ నాయుడుమనోహర కిషోర్ రెడ్డిసాకిర్ భూపాల్ విజయ్ కుమార్ విమల పంచాయతీ సెక్రెటరీలు విజయకుమార్ రామ్మోహన్ ఎం ఈ ఓ సత్యనారాయణ ప్రభుత్వ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద నివాళులు అర్పించిన

# కూటమి నాయకులు

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్** విజయవాడ కొండమీద కనకదుర్గమ్మ అమ్మవారు కొండ కింద వంగవీటి మోహన రంగా ఒక వ్యక్తి వ్యవస్థగా మారి అణగారిన



వర్గాల గొంతుకయ్యారు. వ్యవస్థలో చైతన్యం తెచ్చి తిరుగుబాటుకు బీజం వేశారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్యుడయ్యారు. ఆయనే వంగవీటి మోహన్ రంగా రంగా దివికేగి మూడున్నర దశాబ్దాలు దాటినా ఆ స్ఫూర్తి ఇంకా రగులుతూ సజీవంగానే ఉంది. ఆయన అందరివాడు. అణగారిన వర్గాలకు అభయహస్తం ఇచ్చారు. నేనున్నా అంటూ భరోసా కల్పించారు. అందుకే అమరుడైనా ప్రజల హృదయాల్లో మాత్రం చిరస్థాయిగా నిలిచి, చెరగని ముద్ర వేశారు. దివంగత నేత వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరిస్తూ...ఘన నివాళులు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా రంగ సమస్యలపై యూటీఎఫ్

# నిరంతర పోరాటం

**- యూటీఎఫ్ రాష్ట్ర సహధ్యక్షులు కె. సురేషకుమార్**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్:** విద్యా రంగ,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం యూటీఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తుందని యూటీఎఫ్ రాష్ట్ర సహధ్యక్షులు కె.



సురేషకుమార్ అన్నారు. గురు వారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో వచ్చే నెల 5 నుంచి 7 వరకు కాకినాడలో జరగనున్న యూటీఎఫ్ 17 వ విద్య,వైజ్ఞానిక స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలంటూ ప్రచార జాత నిర్వహించారు. యూటీఎఫ్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 15 వేల మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ఈ సభ కు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఉపాద్యాయులు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశం లో యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి నవీన్ పాటి, జిల్లా సహధ్యక్షులు హేమంత్ కుమార్ ఆర్థిక కార్యదర్శి హెహెూషువ,జిల్లా కార్యదర్శి జయరాజు జిల్లా కార్యదర్శులు సురేష్ బాబు, వెంకటేష్, రాష్ట్ర కౌన్సిలర్ ఖాశీం,ఆలూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బసవరాజు, రుపాలత పాల్గొన్నారు.

## సీపీఐకి వందేళ్ల కార్య క్రమం...

# విజయవంతం చేయండి

**గోరంట్ల డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 99 ఏళ్లు పూర్తి చేసుకొని నేటికి వందేళ్ళ సందర్భంగా డిసెంబర్ 26 నుండి జరిగే శత వార్షికోత్సవానికి సిద్ధమవుతోంది,1925 , డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిరిపించిన సీపీఐ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు,దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన



పార్టీలు కాంగ్రెస్, సీపీఐ మాత్రమేనన్నారు,దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది త్యాగాలు చేశారన్నారు, జైలుకెళ్లారు. ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారు, ఆ పోరాటంలో పాల్గొన్న వారందరినీ స్వాతంత్ర సమర యోధులుగా గుర్తించారన్నారు,సీపీఐ పేదల భూముల కోసం, భుక్తి , విముక్తి కోసం పోరాటాలు చేసింది. స్వాతంత్ర్యానంతరం కూడా సీపీఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేసిందన్నారు, కమ్యూనిస్టు పార్టీ చరిత్ర, త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలన్నారు, ఇందులో పాల్గొన్న సభ్యులు మండల కార్యదర్శి సుధాకర్ ఏ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్ రెడ్డి, సిపిఐ మండలసహాయ కార్యదర్శి లు సురేష్ బాబు, వెంకటేష్, మైలారే రామకృష్ణ, మహేష్, సుకన్య, కృష్ణ ,గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

# చెత్తకుప్పలో ఆడ శిశువు

**కంచికచర్ల గ్రామంలో అమానుషం**

**ఎన్టీఆర్ బ్యూరోడిసెంబర్ 26 సూర్య న్యూస్** కంచికచర్లలో దారుణం అమానవీయ ఘటన గురువారం చోటుచేసుకుంది. కంచికచర్ల ప్రధాన రహదారి రాజ్యలక్ష్మి గ్యాస్ కంపెనీ సమీపంలో చెత్త కుండీలో ఆడ శిశు వును గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. అటుగా వెళుతున్న స్థానికులకు చెత్త కుండీలో నుండి శిశువు ఏడుపు వినిపించడంతో స్థానికులు శిశువుని దగ్గరలోని



ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు తరలించారు. శిశువుపై చీమలో పురుగులు పట్టి ఉండటంతో వైద్యులు చికిత్స అందించి ఐసిడిసిఅధికారులకు అప్పజెప్పడంతో వారు మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు.

# విద్యుత్ బిల్లుల పెంపు పై లాంతరులతో నిరసన ర్యాలీ

**గోరంట్ల డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం విద్యుత్ బిల్లులను భారీగా పెంచి ప్రజల పై భారం మోపిన సందర్భంలో గురువారం శ్రీ సత్య సాయి వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో లాంతరులు చేత పట్టి నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని వాసవి మహల్ నుండి బస్టాండ్ కోడలు వరకు లాంతరులు చేత పట్టి నిరసన తెలుపుతూ ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా ఉషశ్రీ మాట్లాడుతూ సామాన్య ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఎన్నో



ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం సామాన్యుల నడ్డి విరుస్తుందని ఇకనైనా ఇచ్చిన హామీలకు కట్టుబడి వెంటనే హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల పట్టణ కన్వీనర్ మేదర్ శంకర్, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, హరినాథ్ రెడ్డి,పాలసముద్రం ఫక్రుద్దీన్ సాబ్,ఉప సర్పంచ్ రాజారెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి,కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, అంగడి నారాయణరెడ్డి,నాగరాజు,సాయి కృష్ణ,చందు, వైయస్సార్సీపి కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 27 డిసెంబర్, 2024

# గిరిజన ఉప ప్రణాళిక నిధులను వినియోగించండి

**గిరిజనుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల డిసెంబర్ 26 సూర్య న్యూస్** జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లోని గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గిరిజన అభివృద్ధి ఉప ప్రణాళిక పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో 14 మండలాల్లోని 48 చెంచుగూడెంలలో నివాసం ఉంటున్న దాదాపు 53,000 మంది జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో మనసు పెట్టి కృషి చేయాలన్నారు. గిరిజన ఉప ప్రణాళిక కింద కేటాయించిన నిధులు, సంబంధిత పనుల ప్రగతి నివేదికలను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గిరిజన ఉప ప్రణాళిక క్రింద సూచించిన ప్రొఫార్మాలో పథకాల వారీగా లక్ష్యాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరు, నందికొట్కూరు, కొత్తపల్లి, ప్యాపిలి మండలాల్లో అత్యధికంగా గిరిజన తెగలకు సంబంధించిన జనాభా ఉన్నారన్నారు. పీఎం జన్మన్ కింద పక్కా ఇండ్లు, రోడ్ల అనుసంధానం, త్రాగునీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్స్, సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, విద్యుత్ కనెక్షన్లు, మొబైల్ టవర్స్, ఆధార్ సీడింగ్, జన్ ధన్ అకౌంట్ తదితర 11 అత్యవసర సదుపాయ కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చెంచుగూడాల్లో 2063 పక్కా గృహాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. పీఎం జన్మన్ కింద మంజూరైన 527 గృహాలకు గాను 11 మాత్రమే ప్రగతిలో ఉన్నాయని మిగిలిన వాటిని నిర్మించేందుకు లబ్ధిదారులను మోటివేట్ చేయడంతో పాటు గృహాలు నిర్మించి ఇచ్చే సంస్థలను గుర్తించాలని కలెక్టర్ హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్యను ఆదేశించారు. పాణ్యంలో 167, కొత్తపల్లిలో 171, శ్రీశైలంలో 122 ఇళ్లు అత్యధికంగా నిర్మించాల్సి ఉందని... అధికారుల బృందమంతా ఆయా ప్రాంతాలకు వెళ్లి గృహాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భారత ప్రభుత్వం మంజూరు చేసిన పనుల్లో ప్రగతి చూపకపోతే నిధులు మంజూరు కావని కలెక్టర్ గుర్తు చేశారు. పెచ్చెరువు, జానాల గూడెం, చింతలకుంట తదితర గూడాలకు రోడ్డు కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ అధికారులను సూచించారు. ఆరు గిరిజన ప్రాంతాల్లో వైద్య ఉపకేంద్రాలు లేవని మొబైల్ యూనిట్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో ని ఆదేశించారు. ఆత్మకూరు, వెలుగోడు ప్రాంతాలలో రెండు సంక్షేమ హాస్టల్ భవన నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. జానాల గూడెంలో నివసిస్తున్న 50 చెంచు కుటుంబాలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో 517 మందికి ఆధార్, 354 మందికి రేషన్ కార్డులు, 500 మందికి ఉపాధి జాబ్ కార్డులు, 734 మందికి ఎన్టీఆర్ వైద్య సేవా కార్డులు, 813 మందికి కుల ధ్రువీకరణ పత్రాలు, 1917 మందికి బీమా ప్రీమియం, 517 మందికి పెన్షన్ తో పాటు పిఎం కిసాన్, సీసీఆర్సీ కార్డ్స్ లేవని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే సమావేశానికి సూచించిన అంశాల్లో ప్రగతి కనపడాలన్నారు. జిల్లాలో చెంచుగూడాలలో వయసుకు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలు 33 శాతం ఉన్నారని పిల్లల ఎదుగుదలకు అంగన్వాడి కేంద్రాలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పిఓ శివ ప్రసాద్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, లీడ్ డిస్టిక్ మేనేజర్ రవీంద్ర కుమార్, సిపిఓ వేణుగోపాల్ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత



**నార్పల డిసెంబర్ 26సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఉయ్యాల కుంటకు చెందిన తలారి కుళ్ళాయప్ప రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అవ్వడంతో తన తోటి స్నేహితునికి 20000 రూపాయలు సహాయం చేసి మానవత్వం చాటుకున్న హిత హాస్పిటల్ Md రంగాపురం లక్ష్మి నాయుడు,తెలుగు దేశం పార్టీ డాక్టర్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దేగులహాల్ జూటురు మారయ్య**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 26 సూర్య న్యూస్ :** పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జూ టు రు మారయ్య వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వర్యులు మరియు పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం విద్యుత్ బిల్లులను భారీగా పెంచి ప్రజల పై భారం మోపిన సందర్భంగా కూటమి ప్రభుత్వం పై శుక్రవారం నియోజక వర్గ కేంద్రమైన ఆలూరు లో ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో పోరుబాట నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారీ సంఖ్యలో వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పోరుబాట పోస్టర్లతో ఆలూరు విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించి, వినతి పత్రాన్ని అందజేస్తాం అన్నారు. కనుక మండలంలోని వైఎస్సార్సీపీ ఎంపీటీసీ లు , సర్పంచ్ లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి భారీ సంఖ్యలో పాల్గొని పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూటురు లాల్ స్వామి పాల్గొన్నారు.



# కుక్కునూరు లో ఎర్రకవాతు చూపరులను ఆకట్టుకున్న ప్రదర్శన



**కుక్కునూరు డిసెంబర్ 26 సూర్య న్యూస్** భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ నూరేళ్ల వసంతోత్సవాలు పురస్కరించుకొని గురువారం సిపిఐ కుక్కునూరు మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కుక్కునూరు లో భారీ ప్రదర్శన నిర్వహించారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రదర్శన మండల పరిషత్ కార్యాలయం, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం, పోలీసు స్టేషన్, యూనియన్ బ్యాంక్, సంజయ్ నగర్, గ్రామీణ వికాస్ బ్యాంక్,జిసిసి కార్యాలయం, గాంధీ నగర్ హైస్కూల్, సినిమా హాల్ సెంటర్ వరకు కొనసాగింది. ఎర్రజెండా వర్ధిల్లాలి, కష్టజీవుల రాజ్యమే. కమ్యూనిస్టుల లక్ష్యం,దున్నేవానిదే భూమి, పోరాడితే పోయేదేమిలేదు బానిస బతుకులు తప్ప, సమసమాజం స్థాపనే సిపిఐ లక్ష్యం, పోరాడే వానిదే ఎర్రజెండా,అనే నినాదా లు పిక్కటిల్లేలా సిపిఐ శ్రేణులు నినదించారు. ప్రదర్శనలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రేణులు శతాబ్ది ఉత్సవాల ఉత్సాహం తో చేసిన సాంప్రదాయ నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో అగ్రభాగాన సిపిఐ నాయకత్వం పోలవరం నియోజకవర్గం కార్యదర్శి కారం దారయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మైసాక్షి వెంకటాచారి, కొన్నె లక్ష్మయ్య అయితా సురేష్ బాబు,వరకా శ్యామల, కూరాకుల బాబురావు, మడిపల్లి రమణయ్య, పల్లెల బిక్షం, వరకా నరసింహ రావు,నకిరికంటి నాగరాజు,వరసా పాపారావు, సోడె నాగేష్,కొన్నె జయశ్రీ, ఎకో సోమరాజు, నవీన్,సోడె రమేష్,ఉంగా రవ్వా అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల ఏరియాలో ఘనంగా

# సీపీఐ శత వార్షికోత్సవాలు

**వేంపల్లి డిసెంబర్ 26 సూర్య న్యూస్:** సీపీఐ శత వార్షికోత్సవాలు పులివెందుల వ్యాప్తంగా గురువారము ఉదయం నుండి జరిగాయి. వేంపల్లి లో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి బ్రహ్మం హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. దున్నే వారికి భూమి నినాదంతో బూ పోరాటముద్వార వేలాది ఎకరాలను పేదలకు బూపంపిణి చేపట్టడం జరిగిందన్నారు. నేడు బీజేపీ ప్రభుత్వం మతోన్మాద నినాదం తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు దీని పై ప్రజలు అప్రమత్తంగా వుండాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కి రాష్ట్రంలోని రైతులను విద్యార్థులను సబ్బన్న వర్గాలను మోసం చేస్తుందని రైతులకు అందిస్తామని చెప్పిన పెట్టుబడి సహాయం 20 వేల రూపాయలు ఇవ్వకుండా రైతులను ఆందోళనకు గురిచేస్తుందని కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేస్తోందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు , సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు అన్నారు. విద్యుత్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకునేంతవరకు కమ్యూనిస్టు పార్టీ జనవరి మాసంలో ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించేంతవరకు నిరసన కార్యక్రమాలలో మేధావులు, కార్మిక, రైతులు, వ్యాపార వాణిజ్య వ్యాపారస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి కె యం యు కడప జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున , సిపిఐ వేముల మండల కార్యదర్శి ఎస్ చాంద్ భాషా , సిపిఐ నాయకులు మరియు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా

# వేట సాగించాలి

**అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**ధవళేశ్వరం, బొబ్బర్లంక గ్రామస్తులతో డీఎస్పీ గోవిందరావు**

**ఆత్రేయపురం డిశంబర్ 26 సూర్య న్యూస్ :** మండలం బొబ్బర్లంక - ధవళేశ్వరం సరిహద్దుల్లో కాటన్ బ్యారేజి వద్ద మత్స్యకారులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చేపలు, రొయ్యల సీడ్ వేట సాగించాలని కొత్తపేట డీఎస్పీ వై.గోవిందరావు సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా ఎస్పీ బి.వి.కృష్ణారావు ఆదేశాల మేరకు గోవిందరావు అధ్యక్షతన గురువారం కొత్తపేట డీఎస్పీ కార్యాలయంలో బొబ్బర్లంక, ధవళేశ్వరం గ్రామాలకు చెందిన ఫిషర్ మేన్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల వారితో పోలీసులు చర్చించారు. రొయ్యల సీడ్ వేట కోసం ఘర్షణలు పడకుండా ఎవరి పరిధిలో వారు వేట సాగించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వివాదాలు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వివాద పరిష్కారం కోసం తదుపరి సమావేశంలో చేపల వేట, రొయ్యలు వేటకు సంబంధించి సూచనలు ఇస్తామని అప్పటివరకు శాంతియుతంగా వేట సాగించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించి ప్రవర్తించినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ, సి.హెచ్.విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము ఆత్రేయపురం తహశీల్దార్ రాజేశ్వరరావు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అదనపు కట్నం కోసం వేధిస్తున్న

# భర్తపై కేసు నమోదు

**ఆత్రేయపురం డిశంబర్ 26సూర్య న్యూస్ :** అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త పై పోలీసులు కేసు నమోదు, చేశారు. అంకంపాలెం గ్రామానికి చెందిన కాయల సునీత కు 2021లో అదే గ్రామానికి చెందిన కాయలు అనిల్ కుమార్ తో ప్రేమ వివాహం జరిగింది. వీరికి 3 సంవత్సరాల వయస్సు గల బాబు కలదు. ఫిర్యాది అయిన కాయలు సునీత గ్రామ సచివాలయంలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తున్నారు. తన భర్త కరెంట్ వర్క్ చేస్తూ ఉంటాడు. సదరు తన భర్త మద్యానికి బానిసై భార్యను అదనపు కొట్టడం కోసం వేధించడంతో సదరు ఫిర్యాది మేరకు గురువారం ఆత్రేయపురం స్టేషన్ నందు ఫిర్యాదు ఒక కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ రాము తెలిపారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి

# రెవిన్యూ సదస్సు

**నందిగామ డిసెంబర్26 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ నదస్సుల ద్వారా భూ వివాద సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని తహసిల్దార్ బి రామచంద్రుడు అన్నారు. మండలంలోని మునగచెర్ల గ్రామంలో గురువారం పంచాయతీ ఆఫీస్ వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సమావేశంలో ఎమ్మార్వో ఎం సురేష్ మాట్లాడుతూ రెవెన్యూ వివాదాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులల్లోనూ సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అధికారులు సిబ్బంది అంకితభావాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సదస్సుల లక్ష్యాన్ని నెరవేర్చాలని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకుని నిర్లక్ష్యానికి తావు లేకుండా రెవిన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో ఎం సురేష్ ఆర్ ఐ లావణ్య రీసర్వే డ్యూటీ డిటి సర్వేర్ రాంబోజి నాయక్ వీఆర్ఓ గంగరాజు. గ్రామ సర్పంచ్ పొంగులూరు నరసింహయ్య సీనియర్ నాయకుడు కొల్లూరు నాగేశ్వరరావు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పార్టీకి వెన్నెముక లాంటి వారు కార్యకర్తలే

**పామిడి డిసెంబర్ 26 సూర్య న్యూస్** నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీకి తెలుసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు 100 రూపాయలు సభ్యత్వ నమోదు చేసుకుంటే వారి కుటుంబాలకి ఎన్నో ప్రయోజనాలు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం మరియు మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలం నీలూరు గ్రామం నందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ దేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకున్న వారందరూ కుటుంబ సభ్యులే కనుక తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి జనలేని సేవలు చేసిన వారు కూడా సభ్యత్వ నమోదు ఉంటే కచ్చితంగా పార్టీ అండదండలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు స్థలాలను గుర్తించండి

**పూల మొక్కల ద్వారా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోండి...జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల డిసెంబర్ 26 సూర్య న్యూస్** నూతన సంవత్సరంలో జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు స్థలాలను అన్వేషించాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ జి.రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెడ్ క్రాస్ సొసైటీ ముద్రించిన గ్రీట్ విత్ గ్రీన్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రక్త నిల్వ కేంద్ర ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. నూతన సంవత్సర వేడుకలను మొక్కల ద్వారా జరుపుకొని నంద్యాల జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దామన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ఉపయోగపడేలా నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్ తదితర విద్యా సామాగ్రిని అందజేయాలని కలెక్టర్ సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీకి రెండు స్టాళ్ళు ఏర్పాటు చేస్తారని జనవరి వేడుకల రోజున మొక్కలను, విద్యాసామాగ్రిని రెడ్ క్రాస్ సొసైటీకి అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటడంతో పాటు సంక్షేమ వసతి గృహాల్లో విద్యాసామాగ్రిని విద్యార్థులకు పంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల, ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

